# ఈనాడు సిద్దిపేట


శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

# ఆరంభం.. ఆలస్యం

## వైకుంఠధామాల పురోగతిలో అథమం

## నిదానంగా నిర్మాణాలు

అంతిమయాత్ర.. ఆవేదన మిగల్చకూడదనే మంచి ఆశయం చిన్నబోతోంది. క్షేత్రస్థాయిలో కొరవడుతున్న చైతన్యం ప్రగతికి అవరోధంగా మారుతోంది. ఉపాధిహామీ పథకంలో ఊరూరా వైకుంఠ ధామాలను నిర్మించాలని, శ్మశానవాటికలు లేని చింతను తీర్చాలనే ప్రభుత్వ ఆశయానికి ప్రతిబంధకంగా మారుతోంది. పనుల పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనిపించకపోవడం, ఆరంభమైన చోట నిదానంగా నిర్మాణాలు సాగడంతో ఆశించిన ప్రగతి గ్రామాల్లో ఉండటం లేదు. ఆగుతూ.. సాగుతూ నిర్మాణ తంతు నడుస్తోంది. మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా గ్రామాల్లోని పనుల తీరుపై పరిశీలన కథనం...



చందిలో నిర్మాణం తీరిలా..

(సిద్దిపేట)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా శ్మశానవాటికల నిర్మాణానికి రెండు జిల్లాల పరిధిలోని పలు గ్రామపంచాయతీలు ఆసక్తి చూపించాయి. అనుకున్నదే తడవుగా స్థలాల్ని ఎంపిక చేసుకుని గ్రామ పంచాయతీ తీర్మానాలను ఆయా గ్రామాల పాలకవర్గాలు అందించాయి. నెలరోజుల కిందటే ఆయా గ్రామాలు కోరిన విధంగా ఇవి మంజూరయ్యాయి. ఒక్కో వైకుంఠధామానికి రూ.9.50 లక్షలతోపాటు రూ.11లక్షల వరకు అంచనా వ్యయంతో నిర్మించుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇలా మంజూరైన పనుల విషయంలో చాలాచోట్ల అప్పుడే నిర్లక్ష్యం కనిపిస్తోంది. పనుల్ని చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో పలుచోట్ల ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. సిద్దిపేట జిల్లాకు 333, మెదక్ జిల్లాకు 159 చొప్పున వైకుంఠధామాలు మంజూరయ్యాయి. సిద్దిపేటలో 399 పంచాయతీలు ఉండగా ఇక్కడ ఎక్కువ సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపించారు. మంజూరైన 333 పనులకుగాను రూ.33.40 కోట్లు నిధులు వెచ్చించాల్సి ఉంది. మెదక్ జిల్లాలో

మిగతా 7లో



దొంతి గ్రామంలో నిర్మాణ దశలో వైకుంఠధామం

### నిర్మాణాల పరిస్థితి ఇలా...

- శివ్వంపేట మండలం దొంతి, చంది గ్రామాలతోపాటు మరో ఐదు చోట్ల పనుల్లో ప్రగతి కనిపిస్తోంది. తూప్రాన్ మండలంలో అధికంగా 22 మంజూరైనా ఎక్కడా నిర్మాణాలు చివరి దశకు చేరలేదు.
- హుస్నాబాద్ మండలంలో అత్యధికంగా 30 మంజూరవగా ఇక్కడ అనుకున్న విధంగా క్షేత్రస్థాయిలో నిర్మాణాలు కొనసాగడం లేదు. దుబ్బాక మండలంలో 28, చిన్నకోడూరులో 26 నిర్మించాల్సి ఉంది.
- కోహెడలో చాలా పంచాయతీలు వీటి విషయంలో నిర్లిప్తత కనబర్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. స్థలాభావంతో ఇక్కడి పనుల పట్ల ఆసక్తిని చూపించడం లేదు.
- రేగోడ్, కౌడిపల్లి, పెద్దశంకరంపేట, కొల్చారం మండలాల్లో తక్కువ సంఖ్యలో ఇవి మంజూరయ్యాయి. వాటిలో కూడా ఆశించిన మేర అభివృద్ధి కానరావడం లేదు.
- కొన్ని పంచాయతీల్లో మాత్రం సర్పంచులు ప్రత్యేక చొరవను చూపిస్తున్నారు. వీటి నిర్మాణాల కోసం శ్రద్ధను చూపిస్తున్నారు. మెదక్ జిల్లాలోని 10 మండలాల్లో కాస్త వేగంగా సాగుతున్నాయి.

# విపత్తులా.. సమాచారమివ్వండి

## కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** వర్షాకాలం నేపథ్యంలో సిద్దిపేటలోని తాత్కాలిక కలెక్టరేట్‌లో తాజాగా కంట్రోల్‌రూం ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు పడి ఏదైనా విపత్తు సంభవిస్తే కంట్రోల్ రూంకు వచ్చే సమాచారం ఆధారంగా అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యేలా చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టారు. విపత్తు నిర్వహణ-2017 ప్రకారం జిల్లాలోనూ ముందు జాగ్రత్త చర్యగా కంట్రోల్‌రూం ఏర్పాటు చేశారు. గతేడాది జిల్లాలో భారీగా వర్షాలు పడి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు పొంగి పొర్లి రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. కొన్నిచోట్ల చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లింది. ఈ సారి జూన్‌లో సాధారణం కన్నా భారీగా వర్షపాతం నమోదైనా జులైలో మాత్రం నిరాశ కలిగించింది. ఏదేమైనా వర్షాకాలంలో ముందస్తు అప్రమత్తత అవసరం. అన్ని జిల్లాల్లోనూ కంట్రోల్‌రూం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో సిద్దిపేటలోనూ ఆ దిశగా అడుగులు వేశారు. విపత్తు సంభవిస్తే ప్రజలు '08547- 230176, 230000' నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పాలనాధికారి వెంకటరామ రెడ్డి సూచించారు.

శ్రీరామజనసాగరం మధ్య పేజీల్లో

ఇక బ్యాంకుల్లోనే కూలి చెల్లింపులు 2

చొరవ ఫలించింది.. 3

# కలెక్టరేట్ నిర్మాణంలో కదలిక

## త్వరలో భూమిపూజ ✦ సీఎం సమయం కోసం నిరీక్షణ

## 128 ఎకరాల్లో సముదాయం

(సిద్దిపేట)

**కొత్త** కలెక్టరేట్ భవనం నిర్మాణం దిశగా సిద్దిపేట జిల్లా వడివడిగా అడుగులేస్తోంది. ఇటీవలే టెండర్ ప్రక్రియ పూర్తవడంతో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నిర్మాణానికి మోక్షం లభించినట్లైంది. త్వరలోనే దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ చేయనున్నట్లు సమాచారం. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేస్తోంది. ఎంపిక చేసిన స్థలంలో భూమిని చదును చేసే ప్రక్రియను తాజాగా అధికారులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఇక్కడి నూతన కలెక్టరేట్ నిర్మాణ విషయంలో అందరిలో ఆసక్తి నెలకొంది. ముందుగా అనుకున్న విధంగానే కొండపాక మండలం దుద్దెడ శివారులోని నాగులబండ వద్ద ఆధునిక హంగులతో ఈ సమీకృత భవనాన్ని నిర్మించనున్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఈ స్థలాన్ని గతేడాది పరిశీలించి నిర్మాణానికి అనువుగా ఉందని ఆమోదముద్ర వేశారు.

### ముందుగా 50 ఎకరాలు

రాజీవ్ రహదారికి ఆనుకుని సిద్దిపేటకు దాదాపు 10 కి.మీ. దూరంలో ఉన్న దుద్దెడ శివారులో శాశ్వత కలెక్టరేట్ భవనాన్ని నిర్మించాలని ఈ ఏడాది జనవరిలోనే నిర్ణయించారు. ఈ స్థలం కొండపాక మండల పరిధిలోకి వస్తుంది.



కలెక్టరేట్ నూతన భవనం నిర్మించే స్థలమిదే..

మర్పడ్గ, దుద్దెడ శివారులోని సర్వే నంబర్లు 143, 653 పరిధిలో ఉన్న 128 ఎకరాల్లో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం విస్తీర్ణంలో ముందుగా 50 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనపర్చుకున్నారు. ఇటీవలే ర.భ. శాఖ అధికారులకు భూమిని అప్పగించారు. వీరి పర్యవేక్షణలో భూమిలో ముళ్ల పొదలు, చెట్లను తొలగించి చదును చేసే పనిని కొన్ని రోజుల కిందట ప్రారంభించారు. ముఖ్యమంత్రి అనుమతితో వీలైనంత తొందరగా ఇక్కడ భూమి పూజను నిర్వహించి పనుల్ని ప్రారంభించాలని చూస్తున్నారు. నిర్మాణాలు ఆరంభమైన తర్వాత ఏడాదిలోపల భవనాన్ని వినియోగంలోకి తెచ్చేదిశగా అధికారులు సన్నద్ధమవుతున్నారు.

### అన్ని ఒకేచోట

శాశ్వత కలెక్టరేట్ భవనం ప్రత్యేక హంగులతో నిర్మించాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. ప్రజలు, అధికారులకు సౌకర్యంగా ఉండేందుకు, ప్రభుత్వ

మిగతా 7లో

జిల్లాలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో తాత్కాలిక, పొరుగు సేవల ఉద్యోగాల భర్తీకి గ్రహణం పట్టింది. 155 పోస్టుల భర్తీకి నెలల తరబడి ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. వీటిల్లో 124 పోస్టుల భర్తీకి పాలనాధికారి ఈ నెల 4న ఆమోదముద్ర వేసినా దాన్ని 10వ తేదీ వరకూ జిల్లా అధికారిక వెబ్‌సైట్లో పెట్టకపోవడం గమనార్హం. వైద్యారోగ్య శాఖ అధికారుల ఉదాసీన వైఖరికి ఇది అద్దం పడుతోంది. దీంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపికలోనూ లోపభూయిష్ట విధానం అనుసరించినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

# జాప్యం... గోప్యం

## 155 పోస్టుల భర్తీకి గ్రహణం

## వెబ్‌సైట్లో పెట్టడానికీ తీరిక లేదా..!

## అభ్యర్థుల్లో ఆందోళన



సిద్దిపేట మాతా-శిశు సంరక్షణ ఆసుపత్రి

న్యూస్‌టుడే, సిద్దిపేట

**జిల్లాలో** జాతీయ ఆరోగ్యమిషన్, ఆర్‌బీఎస్‌కే పథకంలో భాగంగా వైద్యాధికారులు మొదలుకొని వివిధ విభాగాల్లో 27 పోస్టులు మంజూరయ్యాయి. వీటిని తాత్కాలిక పద్ధతిలో నియమించాల్సి ఉంది. ఏప్రిల్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. అన్ని విభాగాల్లో కలిపి 657 దరఖాస్తులు వచ్చాయి. దీనికి మెరిట్ జాబితా వెలువరించి, అభ్యర్థుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, తర్వాత మెరిట్, రోస్టర్ విధానం ప్రకారం ఎంపిక జాబితా వెలువరించాలి. కానీ దీన్ని అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. మేలో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఎంసీహెచ్‌లో మరో 39 పోస్టులను తాత్కాలిక పద్ధతిలో నియమించుకోవడానికి అనుమతి వచ్చింది. వైద్యారోగ్యశాఖలో మరో 23 పోస్టుల భర్తీకి జూన్‌లో అనుమతి వచ్చింది. వీటిని ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అనంతరం పాలనాధికారి ప్రత్యేక గ్రాంటు కింద ఔట్‌సోర్సింగ్ విధానంలో 66 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చారు. ఇదంతా బాగానే ఉన్నా ఏప్రిల్‌లో 27 పోస్టులకు వచ్చిన

మిగతా 7లో

# ఇక బ్యాంకుల్లోనే కూలి చెల్లింపులు

## కూలీల నుంచి ఖాతా, ఆధార్ సేకరణ



కూలీల నుంచి ఆధార్, బ్యాంకు వివరాలు సేకరిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది

న్యూస్‌టుడే, గజ్వేల్‌గ్రామీణ

ఉపాధికూలీలకు బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లింపులు జరిపి అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నద్ధమయ్యాయి. ఇన్నాళ్లు పోస్టాఫీసు ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఇప్పటినుంచి కూలీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని నిర్ణయించారు. నేరుగా చెల్లింపుల్లో ఎదురవుతున్న జాప్యం, ఇబ్బందులను నివారించేందుకు కూలీలకు బ్యాంకు ఖాతాలోనే నగదు జమ కానుంది. అందులో భాగంగా బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకేజీ(అనుసంధానం) తప్పనిసరి చేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకోసం ఉపాధిహామీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఆధార్‌ను బ్యాంకుఖాతాకు అనుసంధానం చేసేందుకు తగిన సమాచారాన్ని ధ్రువపత్రాల రూపంలో సేకరించేందుకు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వేకి శ్రీకారం చుట్టారు. సర్వే తర్వాత ఆధార్‌కార్డు ఆధారంగా చెల్లింపులు జరుగుతాయి.

### నిరీక్షణకు తెర

ఉపాధి కూలీలకు ఇన్నాళ్లుగా చెల్లిస్తున్న కూలీ డబ్బులను ఆయా గ్రామాల తపాలా కార్యాలయాల ద్వారా అందజేసేవారు. డబ్బుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాగానే కూలీలు రోజంతా బారులుదీరి పోస్టాఫీసు కార్యాలయాల వద్ద నిరీక్షించేవారు. ఉదయం వచ్చి మధ్యాహ్నం వరకు వేచిఉన్న సందర్భాలున్నాయి. ఇదే సమయంలో పోస్టాఫీసులో డబ్బులు నిండుకుంటే మరుసటి రోజు రావాల్సి వచ్చేది. పెద్దనోట్ల రద్దు నిర్ణయం తర్వాత ఉపాధికూలీల కష్టాలు రెట్టింపయ్యాయి. డబ్బులు సమయానికి తపాలా కార్యాలయానికి రాక వారం పది రోజుల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. అయితే ఇకపై ఇలాంటి ఇక్కట్ల నుంచి విముక్తి కలగనుంది. వారి బ్యాంకు ఖాతా నంబర్లను ఉపాధి అధికారులకు అందజేస్తే సరిపోతుంది. లేదా ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకునికి అందజేయాల్సి ఉంటుంది. ఇంతకుముందు ఆధార్ నంబరు ఇవ్వనివారు ప్రస్తుతం బ్యాంకు ఖాతా నంబరుతో పాటు ఆధార్ సంఖ్య అందజేయాలి. నెల రోజుల వ్యవధిలో బ్యాంకు ఖాతాలు లేని కూలీలు కొత్తగా ఖాతాలు తీసుకోవాల్సి ఉంటుంది.

**జిల్లాలో పథకం తీరు ఇది..**

సిద్దిపేట జిల్లాలో 1,96,373 జాబ్‌కార్డులు ఉండగా 14,123 శ్రమశక్తి సంఘాలున్నాయి. వీటి పరిధిలో 2,38,196 మంది కూలీలు పని చేస్తున్నారు. ఇందులో బ్యాంకుఖాతాలు ఉన్నవారు 1,94,048 మంది ఉన్నారు. ఆధార్‌తో ఖాతాను అనుసంధానం చేసేందుకు జిల్లాలో 2,93,084 లక్ష్యం కాగా ఇప్పటివరకు 66 శాతం మాత్రమే పూర్తయింది. ప్రస్తుతం ఆధార్ ఆధారంగానే కూలీల డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రక్రియ మరింత వేగవంతమైంది.

### సకాలంలో వేతనాలు

ఉపాధి పథకంలో సకాలంలో కూలీలకు చెల్లింపులు జరిపేందుకు బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానం చేసే ప్రత్యేక కార్యాచరణ అన్ని గ్రామాల్లో కొనసాగుతోంది. క్షేత్రసహాయకులు కూలీల ఇళ్ల వద్దకు వెళ్లి బ్యాంకు ఖాతా, ఆధార్ సంఖ్య, ఫోన్ నంబర్లు సేకరిస్తున్నారు. అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే ఖాతాలో సకాలంలో వేతనాలు పడటంతో పాటు, కూలీలు కావాల్సినప్పుడు బ్యాంకుకు వెళ్లి తెచ్చుకోవచ్చు.

### పాత విధానానికి స్వస్తి

**- సురేశ్‌బాబు, ఇన్‌ఛార్జి డీఆర్‌డీవో, సిద్దిపేట**

ఉపాధి కూలీలకు బ్యాంకు ద్వారానే కూలి చెల్లింపులు ఉంటాయి. పాత విధానానికి స్వస్తి చెప్పి నూతనంగా కూలీల బ్యాంకు ఖాతాలు, ఆధార్ వివరాలను నెల రోజుల్లో సేకరించాలని సిబ్బందిని ఆదేశించాం. ఈ ప్రక్రియ పూర్తికాగానే డబ్బులను బ్యాంకు ఖాతాల్లోనే వేయడానికి చర్యలు తీసుకుంటాం.



ఉపాధిపనులు చేస్తున్న కూలీలు

## ద్విచక్ర వాహనంపై నుంచి జారిపడి వృద్ధురాలి మృతి

**బెజ్జంకి, న్యూస్‌టుడే:** ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనంపై నుంచి జారి కిందపడి తీవ్ర గాయాలతో వృద్ధురాలు ఆస్పత్రిలో మృతిచెందారు. హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ సమాచారం ప్రకారం గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి అనసూయ (60) గ్రామంలో కొన్నేళ్లుగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. కిరాణా సామగ్రి నిమిత్తం బుధవారం బెజ్జంకికి వచ్చిన అనసూయ సమయానికి బస్సు లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన దొంతి కనుకయ్య ద్విచక్ర వాహనంపై సాయంత్రం తిరుగు పయనమైంది. స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం సమీపంలోకి చేరుకోగానే కిరాణా సామగ్రి సంచి కింద పడిపోతుందని పట్టుకునేందుకు ప్రయత్నించిన అనసూయ ప్రమాదవశాత్తు జారి కిందపడింది. తల, చేతికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందారు. ఆమె భర్త గతంలో మృతిచెందగా మానసిక వికలాంగురాలైన కూతురు ఉంది. మేనల్లుడు సంతోష్‌రెడ్డి గురువారం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు మల్లేశ్వర్ తెలిపారు.

## సీఎం సభకు వెళ్తున్న వాహనం ధ్వంసం

### తప్పిన ప్రమాదం



జీడిపల్లి వద్ద డివైడర్‌ను ఢీకొన్న వాహనం

**మనోహరాబాద్:** ముఖ్యమంత్రి సభకు వెళ్తున్న ఓ వాహనం రహదారి పక్కన ఢీకొని ధ్వంసం కాగా వాహనంలో ఉన్న కార్యకర్తలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి రోడ్డు వంతెనపై గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. పోచంపాడ్‌లో జరుగుతున్న ముఖ్యమంత్రి సభకు వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి ఆరుగురు తెరాస కార్యకర్తలు ఓ వాహనంలో వెళ్తున్నారు. జీడిపల్లి వద్దకు రాగానే రోడ్డు వంతెనపై వాహనం అదుపుతప్పి పక్కనున్న ఇనుపకడ్డీలను ఢీకొట్టింది. ప్రమాదంలో వాహనం ముందు భాగం ధ్వంసం కాగా కార్యకర్తలు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరిని మరో వాహనంలో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## కళాశాలల బంద్ విజయవంతం

**సిద్దిపేట టౌన్:** విద్యార్థులపై లాఠీఛార్జి, అరెస్టులను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను మూసివేయించారు. తరగతులను బహిష్కరించారు. కొన్ని కళాశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై నిరసన వ్యక్తం చేసిన వారిపట్ల పోలీసులు వ్యవహరించిన తీరుసరికాదన్నారు. ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలన్నారు. ఏబీవీపీ ప్రతినిధులు తిరుమలేశ్, లక్ష్మణ్, రాము తదితరులు ఉన్నారు.

**నంగునూరు:** ఏబీవీపీ ఆధ్వర్యంలో నంగునూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులను బహిష్కరించారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏబీవీపీ ప్రతినిధులు చందు, శ్రీనివాస్, కిరణ్, సాయిచంద్ వివరించారు. విద్యార్థులపై లాఠీఛార్జి హేయనీయమని, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు.

## ఇబ్రహీంపూర్ బాగుంది

### దేవరకొండ నియోజకవర్గ సర్పంచుల బృందం కితాబు

**ఇబ్రహీంపూర్ (సిద్దిపేట రూరల్):** ఇబ్రహీంపూర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు బాగున్నాయని నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు అభిప్రాయపడ్డారు. వారు గురువారం సిద్దిపేట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంకుడుగుంతలు, మొక్కల పెంపకం, చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఇంటింటా శౌచాలయాలు, శుద్ధినీటి సరఫరా, సోలార్ విద్యుత్తు వ్యవస్థ, నమూనా పంచాయతీ భవనం, మహిళా మండలి భవనాలను చూశారు. డంపింగ్ యార్డు, నమూనా పాఠశాల భోజనశాల, పశువుల పాకల నిర్మాణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు బాగున్నాయని, వీటిని మా గ్రామాల్లో అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వినియోగం బాగుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, రోమాల బాబు, తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారిని స.హ.కమిషనర్లుగా నియమించాలి



మాట్లాడుతున్న కొర్తివాడ రాజేందర్

**సిద్దిపేట టౌన్:** అర్హులైన వారినే సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా నియమించాలని స.హ.చ.ర.వే (సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక) రాష్ట్ర అధ్యక్షుడు కొర్తివాడ రాజేందర్ అన్నారు. నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మీనారాయణతో కలిసి సిద్దిపేటలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సమాచార కమిషన్‌లో ఖాళీగా ఉన్న ప్రధాన కమిషనర్, కమిషనర్లను ఆరు వారాల్లో నియమించాలని ఆదేశించిన నేపథ్యంలో నీతి, నిజాయతీ కలిగిన వ్యక్తులను ఎంపిక చేయాలన్నారు. అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వారిని రాజకీయాలకు అతీతంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో వైపు వేలాది దరఖాస్తులు విచారణకు నోచుకోకుండా మూలనపడ్డాయని, ఈక్రమంలో వెంటనే ఎంపిక చేయాలన్నారు. సమావేశంలో రక్షణ వేదిక బాధ్యులు సిద్దేశ్వర్, జమీలుద్దీన్, విఠల్, మురళి, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## ఈ-పోస్‌తో వినియోగదారులకు ఎంతో మేలు: డీసీఎస్‌ఓ

**తడ్కపల్లి (సిద్దిపేట అర్బన్):** చౌక ధరల దుకాణంలో ఈ-పోస్ విధానంతో వినియోగదారులకు మేలు జరుగుతుందని పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లిలోని చౌకధరల దుకాణంలో గురువారం ఆయన ఈ-పోస్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చౌకధరల దుకాణం నుంచి సరకులు అందేలా చూస్తామన్నారు. జిల్లాలో ప్రతి దుకాణంలో తప్పనిసరిగా ఈ-పోస్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. తూకంలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కవిత, ఉపసర్పంచి రమేష్, డీలర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వర్ణలత, రాజవ్వ తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారంలో విఫలం: ఎస్ఎఫ్ఐ

**సిద్దిపేట అర్బన్:** విద్యార్థుల త్యాగంతో సాధించుకున్న తెలంగాణలో నేడు విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వారే లేరని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్ అన్నారు. సిద్దిపేటలోని సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి కేజీ-పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పిన తెరాస నేడు ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలు, బోధన రుసుము విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని పేర్కొన్నారు. వసతి గృహాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరితే తమపైనే కేసులు పెడుతూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి రవి, ప్రతినిధులు ఆనంద్, ప్రశాంత్, సాదిక్, మధు, భరత్, శ్రీకాంత్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్

## విద్యా వ్యతిరేక విధానాలు విడనాడాలి: ఏఐఎస్ఎఫ్

**సిద్దిపేట అర్బన్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి కుమార్ అన్నారు. సిద్దిపేటలో సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు విద్యారంగ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని మాయమాటలు చెప్పి నేడు పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల బోధన రుసుము, ఉపకార వేతనాలు చెల్లించడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం అమలులో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పి ఇప్పటికీ రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సిద్దిపేట జిల్లాకేంద్రంలో 30 పోలీసు చట్టం అమలు చేస్తున్నారని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు వర్మ, సుధాకర్, రాజు, నవీన్, రాజిరెడ్డి, సాయి, రాము, అజయ్ తదితరులు ఉన్నారు.




మాట్లాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి కుమార్

# చొరవ ఫలించింది..


గ్రామాల్లో అధ్యాపకుల ప్రచారం (పాతచిత్రం)

- పాలనాధికారికి తోడుగా ప్రిన్సిపల్, అధ్యాపకుల కృషి
- హుస్నాబాద్ డిగ్రీ కళాశాలకు పూర్వ వైభవం
- ప్రథమ సంవత్సరంలో 139 మంది విద్యార్థుల చేరిక

**సాధారణంగా ఓ ప్రైవేటు నర్సరీ పాఠశాలలో ఒక్కో తరగతిలో కనీసం 30 విద్యార్థులు ఉంటారు అలాంటిది ఏకంగా డిగ్రీ కళాశాలలో ఒక్కో సంవత్సరంలో ఏడు, ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారంటే నమ్ముతారా... అవును నిజం. పాలకుల అశ్రద్ధ, అధ్యాపకులు, ప్రిన్సిపల్ చూసీ చూడనట్లు పోవడంతో పదేళ్ల క్రితం ప్రారంభించిన హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరంలో 8 మంది, ద్వితీయ సంవత్సరంలో ఏడుగురు విద్యార్థులు మాత్రమే చేరారు. దీంతో కళాశాల మూత పడుతుందేమోనన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో పాలనాధికారి జోక్యం చేసుకుని ఉన్నత విద్యకు ప్రాణం పోశారు. హుస్నాబాద్ డిగ్రీ కళాశాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న అంశంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..**


డిగ్రీ కళాశాలలో పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి

న్యూస్‌టుడే, హుస్నాబాద్

మూతపడే స్థాయికి చేరిన హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేటు కళాశాలల పోటీని తట్టుకుని ఈ ఏడాది అనూహ్యంగా ప్రవేశాలు పెరిగాయి. ప్రధానంగా పాలనాధికారి వెంకటరామరెడ్డి ముందస్తు చొరవతో ఇది సాధ్యమైంది. ప్రవేశాలపై ముందస్తుగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులతో సమీక్షలు నిర్వహించి లక్ష్యాలను నిర్దేశించడంతో ఈ ఏడాది మొదటి సంవత్సరంలో 139 మంది విద్యార్థులు చేరారు. హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడేళ్లలో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో కేవలం 15 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారంటే పరిస్థితి ఏ దశకు చేరిందో అర్థం చేసుకోవచ్చు. గత ఏడాది ప్రథమ సంవత్సరంలో 20 మందికిపైగా చేరినా చివరకు మిగిలింది ఏడుగురే. ప్రస్తుతం ద్వితీయ సంవత్సరంలో ఏడుగురు, తృతీయ సంవత్సరంలో 8 మంది కలిపి 15 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. కళాశాలలో అధ్యాపక బృందం పూర్తిస్థాయిలో ఉన్నా ప్రైవేటు కళాశాలల పోటీ కారణంగా విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపలేదు.



హుస్నాబాద్‌లో ప్రస్తుత ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం

### పాలనాధికారి చొరవతో...

జిల్లాల పునర్విభజన తర్వాత హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో చేరింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో పాలనాధికారి వెంకటరామరెడ్డి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రవేశాలపై సమీక్ష నిర్వహించారు. హుస్నాబాద్ డిగ్రీ కళాశాలలో పూర్తిగా ప్రవేశాలు తగ్గడంపై చేర్యాల, గజ్వేల్ ప్రిన్సిపల్స్‌ను ఇక్కడి ప్రిన్సిపల్, అధ్యాపకులతో సమావేశం నిర్వహించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. వారు అందజేసిన సమాచారానికి అనుగుణంగా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి దుష్ప్రచారం చేసే ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను పిలిపించి మాట్లాడారు. దుష్ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలో అసౌకర్యాలు, భవనాల దుస్థితిని తెలుసుకునేందుకు పాలనాధికారి స్వయంగా కళాశాలను పరిశీలించారు. పాత భవనానికి మరమ్మతులు చేయిస్తామని, విద్యార్థులకు డెస్క్ బెంచీలు, ప్రయోగశాలల ఏర్పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్ పాసైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో చేర్పించేలా చూడాలని అధ్యాపకులను ఆదేశించారు. ఇందుకు అధ్యాపకులు గ్రామాల్లో తిరగడానికి వాహనాల అద్దె, ఇతర ఖర్చులకు రూ.2 లక్షలు మంజూరు చేశారు. ప్రయోగశాలల నిమిత్తం పాత భవనాన్ని ఆధునీకరిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో 200 మంది విద్యార్థులు చేరేలా మోటివేషన్ చేయాలని ప్రిన్సిపల్, అధ్యాపకులకు పాలనాధికారి లక్ష్యం నిర్దేశించారు. దీంతో వారు మే, జూన్ మాసాల్లో గ్రామాల్లో తిరిగి ఇంటర్ పాసైన విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగు నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వారి శ్రమకు ఫలితంగా ప్రథమ సంవత్సరంలో 139 మంది విద్యార్థులు చేరారు. రెండు విడతల్లో ఆన్‌లైన్ ప్రవేశాల్లో 64 మంది, చివరి ప్రవేశాల్లో 75 మంది చేరారు.

### శిథిల భవనం.. ప్రయోగశాలలు లేకపోవడమే కారణం..

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అధ్యాపకులు ఉన్నా, మౌలిక వసతుల కొరత కారణంగా చేరడానికి విద్యార్థులు ముందుకు రాలేదు. పదేళ్ల క్రితం డిగ్రీ కళాశాల ప్రారంభమైనా నేటికీ శాశ్వత భవనం నిర్మించలేదు. జూనియర్ కళాశాల పాత భవనంలోనే డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నారు. భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం, పరిసరాలు కళాశాల వాతావరణాన్ని ప్రతిబింబించకపోవడంతో విద్యార్థులు కళాశాలలో చేరడానికి ఆసక్తి చూపేవారు కాదు. సైన్సు విద్యార్థులు ప్రయోగాలు చేయడానికి ప్రయోగశాలలు లేవు. దీంతో ఇక్కడ చదవడం కన్నా ప్రైవేటులో చదువుకోవడమే మేలనే అభిప్రాయం వ్యక్తం అయింది. సరైన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఒక దశలో కళాశాల మూత పడుతుందా అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యాయి.


సైన్సు ప్రయోగశాల నిమిత్తం సిద్ధం అవుతున్న భవనం

### కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

*– కల్పన, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హుస్నాబాద్*

కళాశాలలో దాదాపు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. త్వరలో ప్రయోగశాలలకు సంబంధించిన భవనం పూర్తి కానుంది. ల్యాబ్‌కు ఏర్పాటుకు కంప్యూటర్లు కూడా వచ్చాయి. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు ఉన్నారు. అవసరమైన అతిథి అధ్యాపకులు కూడా ఉన్నారు. డెస్క్ బెంచీలు కూడా వస్తున్నాయి. ప్రయోగశాల పరికరాలు, నీటి శుద్ధి యంత్రం రావలసి ఉంది. పాలనాధికారి చొరవ ఫలితమిచ్చింది. అధ్యాపకుల ప్రచారం కలిసి వచ్చింది. దీంతో ఈ ఏడాది ప్రవేశాలు బాగా పెరిగాయి.

## కవిత్వం హృదయ సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది

### తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు సిధారెడ్డి

**సిద్దిపేట టౌన్:** కవిత్వం హృదయ సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుందని, ఉద్విగ్న మానవ సంభాషణే కవిత్వమని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ-పీజీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో యూజీసీ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్ సంయుక్తంగా కవితా రచన రాష్ట్ర స్థాయి కార్యశాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన ప్రారంభించి మాట్లాడారు. సామాన్యుడి కష్టాలు, కన్నీళ్లను కవిత్వం ప్రతిబింబించగలిగే విధంగా కరుణ రసాత్మకం కావాలన్నారు. కవిత్వానికి పద్యం, గేయం, వచనం రూపాలు మాత్రమేనని.. మరోరకంగా వ్యక్తి అనుభవాలు, అనుభూతులను సైతం వ్యక్తీకరిస్తుందన్నారు. మానవీయ విలువలకు పట్టం కడితేతే ఉత్తమ కవిత్వంగా నిలుస్తుందన్నారు. డిగ్రీ కళాశాల వైవిధ్యమైన కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. ఓయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ప్రొ. కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగించారు. ధ్వని పూర్వకమైన కవిత్వమే ఉత్తమమని ప్రాచీన అలంకారికులు తెలిపారని వివరించారు. మహాభారతం, రామాయణం కావ్యాల అధ్యయనం ఉత్తమ కవిత్వ ఆవిష్కరణలకు బాటలు వేస్తుందన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొ. శివారెడ్డి, సహాయక ఆచార్యులు జి.బాల శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ నేటి తరం కవితారచనలో మెలకువలను అలవర్చుకోవాలన్నారు. యువతరం మేలురకమైన రచనలను అధ్యయనం చేయాలని హితవు పలికారు. పద్య కవితా రచన అంశంపై డా. తిరుమలాచార్య, గేయ కవితా రచన అంశంపై డా. వడ్డేపల్లి కృష్ణ, వచన కవితా రచనపై కవి కోటేశ్వర్‌రావు మాట్లాడారు. మూడు దశల్లో కార్యశాల కొనసాగింది. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా సారస్వత పరిషత్ కార్యదర్శి చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేశారు. కార్యశాల కార్యనిర్వాహక కార్యదర్శి డా. హరినాథశర్మ, యూజీసీ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి, ఐక్యూఏసీ సమన్వయకర్త ఏవీ శర్మ, అధ్యాపకులు రమణి, రమేశ్‌బాబు, రామాచారి, శంకర్, దుర్గాప్రసాద్, పీడీ ప్రభు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నందిని సిధారెడ్డి

## గోదాముల్లోనే తూకం వేయాలి

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** మండల నిల్వ కేంద్రాల్లోనే సరకులు తూకం వేసి రేషన్ దుకాణాలను పంపాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నుంచి వివిధ అంశాలపై ఆయన జిల్లాల అధికారులతో గురువారం దృశ్యసమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేషను డీలర్లు క్వింటాకు రూ.70 కమీషన్ ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారని, ఈ ప్రతిపాదన సీఎం వద్ద పరిశీలనలో ఉందన్నారు. ఈ-పోస్ విధానం తప్పక అమలు చేయాలనీ, సమస్యలుంటే జిల్లా అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ పీడీఎస్ డాటా బేస్‌లో కార్డుదారులవి 43 శాతం చరవాణి నంబర్లు మాత్రమే అనుసంధానం అయ్యాయని, శతశాతం పూర్తి చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియ ఈ నెల చివరికల్లా పూర్తిచేయాలన్నారు. సిద్దిపేట తాత్కాలిక కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ అధికారి రవీందర్, మార్కెటింగ్ శాఖ అధికారి నాగేశ్వర శర్మ పాల్గొన్నారు.


సిద్దిపేటలో దృశ్య సమీక్షకు హాజరైన జేసీ పద్మాకర్, అధికారులు

## 11, 12 తేదీల్లో సంయుక్త ఎంపిక శిబిరం

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** జిల్లా షెడ్యూలు కులాలు, షెడ్యులు తెగల అభివృద్ధి, వెనుకబడిన, అల్పసంఖ్యాక శాఖల ఆధ్వర్యంలో సిద్దిపేట బీసీ అధ్యయన కేంద్రం ఆవరణలో డ్రైవర్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సంయుక్త ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారి మణెమ్మ తెలిపారు. అంతర్జాలంలో దరఖాస్తు చేసిన వారు డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జి నంబర్, పాన్, ఆధార్ కార్డు, స్థానిక, ఆదాయ, కుల, విద్యార్హత, వయసు ధ్రువీకరణ పత్రాలతో ఆయా తేదీల్లో హాజరు కావాలని కోరారు.

# సిద్దిపేట

## డయాలసిస్ యంత్రాల రాక

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** సిద్ధిపేట జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ ఆసుపత్రిలో కేంద్రం కోసం గదులను సిద్ధం చేస్తున్నారు. గురువారం ఐదు డయాలసిస్ యంత్రాలు వచ్చాయి. సిబ్బంది వీటిని ఆసుపత్రిలో భద్రపర్చారు. త్వరలోనే కేంద్రం ప్రారంభించనున్నారు. దీంతో కిడ్నీ రోగులు హైదరాబాద్ వెళ్లాల్సిన బాధ తప్పనుంది.

# చిత్రం చూడండి.. పరిష్కారం చూపండి

న్యూస్‌టుడే, సిద్ధిపేట టౌన్

**పట్టణంలోని పలు కాలనీల్లో చిన్నపాటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వెలగని వీధిదీపం.. వృథాగా తాగునీరు.. రోడ్డుపై అడ్డదిడ్డంగా పైపులు.. పేరుకుంటున్న మురుగు కాల్వలతో ఇక్కట్లు అనివార్యంగా మారుతున్నాయి. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని 'న్యూస్‌టుడే' వాట్సాప్ ద్వారా అధికారులకు విన్నవిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో అవస్థలు ఇలా..**

**వాట్సాప్‌లో సమస్యల నివేదనకు ప్రాంతాల వారీగా చరవాణి నంబర్లు..**

సిద్దిపేట: 98850 89979

సిద్దిపేట టౌన్: 99635 85053

సిద్దిపేట రూరల్: 91774 54529

చిన్నకోడూరు: 94923 02029

నంగునూరు: 94401 26566

### రహదారిపై అడ్డదిడ్డంగా పైపులు..



**సమస్య:** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణంలో భాగంగా పైపులు రోడ్డుపక్కన వేశారు. కొన్ని రోడ్డుపై అడ్డదిడ్డంగా వేయడంతో రాకపోకలు సాగించడం కష్టమవుతోంది. రాత్రివేళల్లో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

**- వెంకటయ్య, కాలనీవాసి**

**సమాధానం:** రహదారి పక్కన ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- నాగభూషణం, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్**

### వెలగని వీధిదీపం..



**సమస్య:** పట్టణంలోని మారుతినగర్‌లో నీలకంఠేశ్వరాలయం ముందు వీధిలో విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన దీపం వెలగడం లేదు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి. వర్షాకాలం కావడంతో రాత్రివేళ ఇబ్బందిగా ఉంటోంది. విష కీటకాలు సంచారం పెరిగింది. వెంటనే అధికారులు స్పందించి వీధిదీపం ఏర్పాటు చేయించాలి.

**- శరత్, మారుతినగర్, సిద్దిపేట**

**సమాధానం:** పరిశీలించి విద్యుత్తు దీపం మరమ్మతులకు ఆదేశిస్తాం.

**- లక్ష్మణ్, పురపాలిక డీఈ, సిద్దిపేట**

### నీటి వృథాకు అడ్డేది..



**సమస్య:** పట్టణంలోని సిరిసిల్ల రహదారిలో రేణుకా ఎల్లమ్మ ఆలయం సమీపంలో తరచూ నీరు వృథా అవుతోంది. పైపులైన్‌కు అనుసంధానంగా మధ్యలో వాల్వ్‌కు ఏర్పాటు చేసిన పైపు నుంచి పలువురు తాగు నీటిని పట్టుకుంటున్నారు. ఆ తరువాత పైపును రహదారిపైనే వదిలిపెడుతుండటంతో నీరు వృథాగా పోతోంది. **- శంకర్, సిద్దిపేట**

**సమాధానం:** పరిశీలించి నీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకుంటాం. **- లక్ష్మణ్, పురపాలిక డీఈ, సిద్దిపేట**

### ముందుకు కదలని మురుగు కాల్వలు..



**సమస్య:** పట్టణంలోని మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణంలో భాగంగా పలుచోట్ల మురుగు కాల్వలను ఆనుకొని గుంతలను తవ్వుతున్నారు. ఫలితంగా మురుగు కాల్వలు పూడుకుపోతున్నాయి. మురుగు ముందుకు కదలని పరిస్థితి నెలకొంది. పైపులైన్ నిర్మాణం పూర్తి అవగానే కాల్వలను నిర్మించాలి.

**- సీహెచ్ బాలాజీ, సిద్దిపేట**

**సమాధానం:** సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పునరావృతం కాకుండా చూస్తాం.

**- కృష్ణారెడ్డి, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్, సిద్దిపేట పురపాలిక**

## పోచంపాడుకు తరలిన తెరాస శ్రేణులు

**బెజ్జంకి, న్యూస్‌టుడే:** శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ప్రారంభోత్సంలో భాగంగా నిజామాబాద్ జిల్లా పోచంపాడులో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు మండలం నలుమూలల నుంచి తెరాస శ్రేణులు తరలివెళ్లారు. గ్రామాలకు ప్రత్యేకంగా కేటాయించిన ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో నాయకులు నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. మండల పరిధిలోని దేవక్కపల్లి, తోటపల్లి, క్రాసింగ్ రాజీవ్ రహదారి కూడళ్లతో పాటు గ్రామాల ప్రధాన కూడళ్లలో సభకు తరలిన నాయకులు, వాహనాలతో సందడి నెలకొంది. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**సిద్దిపేట అర్బన్:** సిద్ధిపేటలోని 132 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా నేడు (శుక్రవారం) నాలుగు గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు సిద్ధిపేట ట్రాన్స్‌కో డీఈ చంద్రారెడ్డి తెలిపారు. సిద్ధిపేట అర్బన్, రూరల్, చిన్నకోడూరు మండలాల్లో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఛత్రపతి విగ్రహానికి క్షీరాభిషేకం

**బెజ్జంకి, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శివాజీ విగ్రహాన్ని అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది పిరికిపందల చర్యని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కారకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శివాజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పేర్కొన్నారు. సర్పంచి రావుల నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, రామారావు, అశోక్, నారాయణరెడ్డి, సంపత్, మహేందర్, నరేందర్, రమేష్, ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు డిమాండ్

**బెజ్జంకి, న్యూస్‌టుడే:** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుం విడుదల చేయాలనే డిమాండ్‌తో ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కన్వీనర్ అడుకని వీరేశం అన్నారు. విద్యార్థులపై లాఠీఛార్జీని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బంద్ పాటించినట్లు తెలిపారు. విద్యార్థులపై 30 యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం సబబు కాదని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు లేదా అని ప్రశ్నించారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని, ఉపకారవేతనాలు, బోధన రుసుం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సందీప్, వెంకటేష్, ఇంతియాజ్, ప్రశాంత్, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు వినతి



డీఆర్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మల్లారం యువకులు

**సిదిపేట అర్బన్:** సుజల స్రవంతి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని కోరుతూ చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామ యువకులు గురువారం సిద్ధిపేటలో డీఆర్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి గ్రామంలో సుమారు వంద కుటుంబాల నుంచి 200 ఎకరాల భూమి సేకరించారు. భూములు కోల్పోయిన వారికి పునరావాసం కింద ఉపాధి కల్పిస్తామని ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారని తెలిపారు. ఇపుడు గ్రామ యువకులకు అవకాశం ఇవ్వకుండా ఇతర ప్రాంతాల వారితో పనులు చేయిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన యువకులు శ్రీనాథ్, అజయ్, సాయికుమార్, దేవేందర్, భాను, అరుణ్, సాగర్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగింపు



సెల్లారులో అక్రమ నిర్మాణం కూల్చివేత

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** సిద్ధిపేట పట్టణంలోని భవనాల సెల్లార్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై పట్టణ ప్రణాళిక విభాగం కొరడా ఝులిపిస్తోంది. టీపీఓ స్వామి నాయక్ ఆధ్వర్యంలోని బృందం గురువారం కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసే ప్రక్రియ చేపట్టింది. సాయంత్రానికి దాదాపు నాలుగు చోట్ల కూల్చివేశారు. ఈ సందర్భంగా పలువురు భవన యజమానులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో టీపీఓ స్వామినాయక్ కల్పించుకొని గతంలోనే నోటీసులు జారీ చేసి, కూల్చివేతకు తగినంత సమయం ఇచ్చామని, అయినా స్పందించక పోవడంతో తామే నేరుగా రంగంలోకి దిగామన్నారు. ఇప్పటికైనా భవన యజమానులు స్వచ్ఛందంగా కూల్చివేయాలని, లేదంటే తామే ఆ ప్రక్రియ చేపడతామన్నారు. కార్యక్రమంలో టీపీఎస్ హబీబున్నీసా, టీపీబీఓలు ప్రవీణ్‌కుమార్, రాజీవ్‌రెడ్డి, రఘునాథ్ పాల్గొన్నారు.

**తడ్కపల్లి (సిద్దిపేట అర్బన్):** సిద్ధిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామంలో అక్రమంగా వెలసిన వెంచర్లను గ్రామ పంచాయతీ అధికారులు గురువారం తొలగించారు. గ్రామంలో 13 ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ వెంచర్లలో వేసిన కడీలను ట్రాక్టర్ సాయంతో తొలగించినట్లు గ్రామ కార్యదర్శి హేమలత తెలిపారు. పంచాయతీ అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి

**బండచెర్లపల్లి (సిద్దిపేట రూరల్):** వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను పాటిస్తే నులి పురుగులు పిల్లలకు వచ్చే అవకాశం ఉండదని బండచెర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి క్రిష్ణ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాలలో నివారణ మాత్రలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి ఆవరణను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పుల్లూరు పీహెచ్‌సీ ఏఎన్‌ఎం సునీత, నాయకులు ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు డిమాండ్



సంయుక్త పాలనాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ సిద్ధిపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం పాత బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివెళ్లి నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా సంయుక్త పాలనాధికారి పద్మాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పెద్దమాతరి బాబు మాట్లాడుతూ.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలం అని చెబుతూనే వర్గీకరణ విషయమై పార్లమెంటులో చర్చించడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, బాబు, అశోక్, మల్లేశం, యాదగిరి, పరశురాములు, యాదయ్య, నరేష్, ఎల్లం, లత తదితరులు ఉన్నారు.

# సిద్దిపేట

## ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

**సిద్దిపేట అర్బన్:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్తు నియంత్రికల మరమ్మతు కార్మికులు సిద్దిపేట విద్యుత్తు శాఖ కార్యాలయంలో గురువారం విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియంత్రికల మరమ్మతు కార్మికులు చేపట్టిన సమ్మె గురువారానికి పదకొండో రోజుకు చేరింది. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.



# సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

**ఉపాధ్యాయ సంఘాల ఆందోళనలు**




సిద్దిపేటలో నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు

**సిద్దిపేట టౌన్:** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని అర్బన్ తహసీల్ కార్యాలయం వద్ద గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ పరమేశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు. కమిటీ ప్రతినిధులు తిరుపతిరెడ్డి, యాదగిరి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో సీపీఎస్ రద్దుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా పరిణమించిన నూతన పింఛను విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగించాలన్నారు. సంబంధిత అంశంపై తక్షణమే ప్రభుత్వాలు స్పందించాలన్నారు. టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, డీటీఎఫ్ ప్రతినిధులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నిరంజన్, శ్రీకాంత్, సత్యనారాయణ, నగేశ్, రాజిరెడ్డి, కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

**నంగునూరు:** ఉపాధ్యాయ, ఉద్యోగుల భద్రతను అగమ్యగోచరం చేసి ఆందోళనకు గురిచేస్తున్న సీపీఎస్‌ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్) ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం వద్ద గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ విజయభాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధులు యాదగిరి, తిరుపతిరెడ్డి మాట్లాడారు. సీపీఎస్‌తో వృద్ధాప్యంలో జీవనం కష్టంగా మారుతుందన్నారు. ఉద్యోగులకు రక్షణ కరవైందన్నారు. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు నర్సింలు, సురేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, నరేశ్, రాజయ్య, గురువప్ప తదితరులు ఉన్నారు.



చిన్నకోడూరులో వినతిపత్రం ఇస్తున్న యూఎస్‌పీఎస్ ప్రతినిధులు



నంగునూరులో వినతిపత్రం అందజేత

**చిన్నకోడూరు:** పాత పింఛన్ విధానం అమలుకు ప్రభుత్వం పునరాలోచన చేయాలని పీటీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.జానకిరాములు అన్నారు. గురువారం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీఎస్ (ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి) ఆధ్వర్యంలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులకు పింఛన్ హక్కు అని అన్నారు. సీపీఎస్ అమలుతో ఉద్యోగులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూఎస్‌పీఎస్ ప్రతినిధులు గణేష్, సాదక్‌పాషా, ఎ.శ్రీనివాస్, జె.రమేష్, రాజయ్య, పద్మయ్య, పరమేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యకు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల పరిష్కారం

**సిద్దిపేట టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో వలంటీర్లు శ్రమదానంతో వర్షపు నీటి మట్టికట్టను నిర్మించారు. కళాశాల ఆవరణలో క్రీడా ప్రాంగణంలో వర్షం నీరు కారణంగా భూమి కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో క్రీడా మైదానం దెబ్బతినడమే కాక నిత్యం నడకకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమ అధికారి హుస్సేన్, వలంటీర్లు.. రాళ్లు, ఇటుకలు, మట్టితో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తాజా నిర్మాణంతో భూమి కోతను నివారించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించవచ్చని తెలిపారు. వలంటీర్లను అభినందించారు. ఓయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రావు, అధ్యాపకులు యాదవ్, అయోధ్యరెడ్డి, శ్రీశైలం, రఘునందన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈ-పోస్‌తో పారదర్శకత

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** ఈ-పోస్ విధానంతో రేషన్ సరకుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని 10వ వార్డులో శ్రీనివాస్ నగర్ రేషన్ దుకాణంలో ఈ-పోస్ విధానాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సరకులు పక్కదారిపట్టకుండా ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్, నేత ఆకుల నర్సయ్య పాల్గొన్నారు. ఆరో వార్డులో ఈ-పోస్ విధానంలో సరకులు అందజేసే ప్రక్రియను తెరాస నేత సాకి ఆనంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు శ్రీహరి, శశి తదితరులు పాల్గొన్నారు. వీటితోపాటు పట్టణంలోని పలు దుకాణాల్లో గురువారం ఈ ప్రక్రియను ప్రారంభించారు.

## మాత్రతో మంచి ప్రయోజనాలు

**గుర్రాలగొంది (చిన్నకోడూరు):** నులి పురుగుల నివారణకు ప్రభుత్వం అందించే మాత్రలతో మంచి ప్రయోజనం ఉంటుందని జడ్పీటీసీ సభ్యురాలు కమల అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధి గుర్రాలగొంది గురుకుల పాఠశాలలో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జడ్పీటీసీ, ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఇబ్రహీంనగర్‌లో వైద్యురాలు సరిత ప్రారంభించారు. మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు కళాశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు. కార్యక్రమంలో సర్పంచి ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు మల్లేశం, ఎంపీడీవో జాఫర్‌ఖాన్, సూపర్ వైజర్ రాజేందర్, పీహెచ్ఎన్ ఖాసిం, మండల పరిధిలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**బెజ్జంకి, న్యూస్‌టుడే:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు వైద్య సిబ్బంది గురువారం మాత్రలు పంపిణీ చేశారు. 1 నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న 6,266 మంది చిన్నారులకు గాను 5,106 మందికి మాత్రలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఎంపీపీ ఒగ్గు దామోదర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని పాఠశాలల్లో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులకు మాత్రలు వేశారు. సర్పంచి నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, వైద్యాధికారి వినోద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.

## బేటీ పడావో.. బేటీ బచావో రాఖీ

### బాలసదనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** సిద్దిపేట బాలసదనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం రాఖీ పండగ జరిపారు. భేటీ పడావో...భేటీ బచావో నినాదంతో రూపొందించిన రాఖీలను ఇందులో వినియోగించారు. పిల్లలు ఒకరికొకరు కట్టుకోవడంతో పాటు కార్యక్రమానికి విచ్చేసిన బల్దియా ఛైర్మన్ కడవేర్గు రాజనర్సుకు కూడా కట్టారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ జిల్లా అధికారి స్వప్న మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ నినాదంతో రక్షాబంధన్ చేపడుతున్నామన్నారు. దీనివల్ల బాలికల ప్రాధాన్యాన్ని చాటి చెప్పడం, వారికి ప్రాముఖ్యం ఇవ్వాలనే అంశాన్ని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వహీద్, తెరాస నేత మల్లికార్జున్ పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**గోపులాపూర్ (చిన్నకోడూరు):** శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని సర్పంచి శ్రీనివాస్ అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధి గోపులాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి, ఉపాధ్యాయురాలు రజితలు తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరించారు. తల్లి తీసుకునే పౌష్టికాహారంతోనే బిడ్డ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త భార్గవి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## జీవ ఎరువుల వినియోగానికి ప్రాధాన్యం

**రామునిపట్ల (చిన్నకోడూరు):** రైతులు జీవ ఎరువుల వాడకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని బాల వికాస స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీరాం అన్నారు. మండల పరిధి రామునిపట్లలో బాల వికాస ఆధ్వర్యంలో ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా జీవ ఎరువులతో సాగుచేసిన పంటలను గురువారం పరిశీలించారు. అంతకు ముందు జీవ ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డీఏలు శంకర్, రాజు, శ్రవణ్ మాట్లాడుతూ.. జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.



## ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా **శ్రీ దూస శ్రీనివాస్** తండ్రి **మల్లయ్య**, నివాసం సిద్దిపేట, గారి వద్ద వారి యొక్క ఆస్తి అనగా ఇం. నం. 8-1-76 మరియు 77 హైదరాబాద్ రోడ్, (పాత ఎల్ ఐ సి ఆఫీస్ ఎదురుగా) సిద్దిపేట గల దానికి సంబంధించిన ఖాళీ స్థలము. దీని విస్తీర్ణము 200 చ॥గ. దీని హద్దులు **తూర్పు:** ఎర్రగుంట లలిత మరియు కె. కవిత గార్ల ఆస్తి. **పడమర:** హైదరాబాద్ రోడ్డు, **ఉత్తరం:** దూస శ్రీధర్ గారి ఆస్తి, **దక్షిణము:** దూస నరహరి గారి ఆస్తి గల దానిని నాక్లయింటు ఖరీదు చేసి విక్రయ ఒప్పంద పత్రము కుదుర్చుకుని అడ్వాన్సు డబ్బులు కూడా చెల్లించినారు. కనుక ఇట్టి విక్రయ ఒప్పంద విషయంలో ఎవరికైన ఎలాంటి ఆక్షేపణలు ఉన్నచో, వారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయంలో సంప్రదించగలరు. లేనిచో తదుపరి ఎవరి ఆక్షేపణలు చెల్లనేరవు.

**కె. శివచరణ్**
అడ్వకేట్ & నోటరీ, సిద్దిపేట
సెల్: 9849341518

## కులవృత్తుల సంక్షేమానికి కృషి

**గుర్రాలగొంది (చిన్నకోడూరు):** ప్రభుత్వం అన్ని కులవృత్తుల వారికి చేయూతనందిస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి పనిస్తోందని ఎంపీపీ మాణిక్యరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి గుర్రాలగొందిలో ఎంపీపీ, సర్పంచి ఆంజనేయులుతో కలిసి ఆరుగురు లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు శత శాతం లబ్ధి చేకూర్చే పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. యాదవులకు 75 శాతం రాయితీపై గొర్రెల యూనిట్లు అందిస్తోందన్నారు. అంతకు ముందు గ్రామ గొర్రెల కాపరులు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మల్లేశం, సంఘ ప్రతినిధులు పి.లక్ష్మణ్, స్వామి, రమేష్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సమాచారం

**చిన్నకోడూరు:** స్థానిక ప్రమీల గ్యాస్ ఏజెన్సీలో గురువారం నమోదు చేసుకున్న చిన్నకోడూరు, నంగునూరు మండలాల వినియోగదారులకు 42 గంటల్లో సిలిండర్లు సరఫరా చేస్తామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ సతీష్ కోరారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**బూరుగుపల్లి (సిద్దిపేట అర్బన్):** గర్భిణులు బలవర్ధక ఆహారం తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి స్వప్న సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరం అని తద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. గ్రామ అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాసాయిపేటలో బీసీ బాలుర వసతి గృహం

**మాసాయిపేట, వెల్దుర్తి:** మండలంలోని మాసాయిపేటలో త్వరలో బీసీ బాలుర వసతి గృహాన్ని మళ్లీ ఏర్పాటు చేస్తామని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి సుధాకర్ అన్నారు. గురువారం ఆయన మాసాయిపేటలో వసతిగృహం ఏర్పాటు కోసం గతంలో నిర్వహించిన ఉన్నత పాఠశాల పాత భవనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం మాసాయిపేటలోని బీసీ బాలుర వసతిగృహాన్ని తూప్రాన్ బీసీ బాలుర వసతి గృహంలో విలీనం చేశామని, ఇక్కడ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మళ్లీ ఏర్పాటుకు పరిశీలన జరుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి మధుసూదన్‌రెడ్డి, వార్డుసభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏసీపీ నర్సింహారెడ్డి



మైదానంలో ఉత్సాహంగా..

# తొలిసారి.. ఫుట్‌బాల్ సంబురం

## సందడిగా డిగ్రీ కళాశాల మైదానం

**సిద్దిపేట టౌన్:** జిల్లాకేంద్రంలో తొలిసారి ఫుట్‌బాల్ సంబురం మొదలైంది. క్రీడాకారులతో సిద్దిపేటలోని డిగ్రీ కళాశాల మైదానం గురువారం సందడిగా మారింది. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-16 విభాగాల్లో పోటీలకు శ్రీకారం చుట్టారు. మొత్తం ఆరు జట్లు తలపడనున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా తొలిసారి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. తొలిరోజు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఉత్సాహపూరిత వాతావరణంలో ఎవరికి వారు ప్రత్యేకత చాటారు. రెండు రోజుల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు.

### క్రీడలతో దారుఢ్యం.. ఉత్సాహం..

క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు ఉత్సాహంగా ఉంటారని ఏసీపీ నర్సింహారెడ్డి అన్నారు. కళాశాల మైదానంలో ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. లాంఛనంగా ప్రారంభించిన ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో ఆటలకు తప్పక సమయం కేటాయించాలని కోరారు. నిత్య సాధనతో సాంఘిక, మానసిక వికాసం పొందవచ్చన్నారు. అందుబాటులో ఉన్న మైదానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ ప్రభు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ట్రాఫిక్ సీఐ శివశంకర్, నీటి పారుదల శాఖ ఈఈ రవీందర్‌రెడ్డి, శిక్షకులు అక్బర్, రెఫరీ లారెన్స్ పాల్, పీఈటీలు మధు, విజయ్, బాలకృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**మొత్తం ఆరు జట్లు..**

అండర్-14 విభాగంలో సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత, వికాస్, ఆంబిటస్ పాఠశాలలు, అండర్-16 విభాగంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్లు తలపడ్డాయి. ఒక్కో జట్టులో మొత్తం 16 మంది క్రీడాకారులు ఉంటారు. వీరిలో 11 మంది బరిలో ఉండగా.. మరో ఐదుగురు అదనంగా ఉంటారు. ఆయా విభాగాల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేయనున్నారు. పంద్రాగస్టు వేడుకల్లో బహూకరించనున్నారు. పాలనాధికారి వెంకటరామరెడ్డి ప్రోత్సాహంతో తొలిసారి ఏర్పాటైన ఫుట్‌బాల్ కోర్టు ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు తొలిసారి పోటీలకు అంకురార్పణ చేశారు.

## గ్రామంలో పరిశుభ్రత చర్యలు



కొడిపల్లి మండలం భుజిరంపేటలో వీధులను శుభ్రం చేస్తున్న డీపీఓ, యువకులు

**భుజిరంపేట (కౌడిపల్లి):** మండల పరిధిలోని భుజిరంపేట గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం వీధులను పరిశుభ్రం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి హనోక్ ఆధ్వర్యంలో యువకులు చీపుర్లు చేతబట్టి గ్రామంలోని అన్ని వీధులను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ప్రతివారం కచ్చితంగా శ్రమదానం చేసి వీధులను శుభ్రం చేయాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఉన్నత్ భారత్ అభియాన్‌లో భాగంగా శౌచాలయాలు, ఇంకుడు గుంతలు శతశాతానికి చేరువలో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామైక్య సంఘం మహిళలతో సమావేశం నిర్వహించారు. బహిరంగ మలమూత్ర విసర్జన లేకుండా చూడాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. మండల ఇన్‌ఛార్జి అభివృద్ధి అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీశైలం, ఐఐటీ ఫ్యాకల్టీలు డాక్టర్ శశిధర్, శారద, దేవరాజ్, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా సమన్వయకర్త సంతోష్, ప్రేరక్ విశాల్, గ్రామ సర్పంచి కిష్టమ్మ, ఉపసర్పంచి మధుసూదన్‌రెడ్డి, గ్రామ వీఆర్వో సోమరాజు, కార్యదర్శి శ్రీనివాస్, ఏపీఎం సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాసియా థాయ్ బాక్సింగ్ పోటీల్లో హుస్నాబాద్ విద్యార్థుల ప్రతిభ

### పలు విభాగాల్లో బంగారు, వెండి పతకాలు

**హుస్నాబాద్, న్యూస్‌టుడే:** తమిళనాడులోని కన్యాకుమారిలో జరిగిన సౌత్ ఆసియా థైబాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2017-18 పోటీల్లో తెలంగాణ తరఫున హుస్నాబాద్ ప్రాంత విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి పతకాలు కైవసం చేసుకున్నారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో రెండు బంగారు, మూడు వెండి, రెండు కాంస్య పతకాలు సాధించారని శిక్షకుడు కంటె రాజు తెలిపారు. అండర్-12 (20-25కేజీల) విభాగంలో ఎం.స్వరణ్‌జిత్ కాంస్య పతకం, అండర్-14 (50-55 కేజీల) విభాగంలో పి.తరుణ్ కాంస్య పతకం, అండర్-17 (55-60కేజీల) విభాగంలో ఎన్.మనోహర్ బంగారు పతకం, అండర్-17 (80-85కేజీల) విభాగంలో సిహెచ్. భరత్ బంగారు పతకం, అండర్-17 (70-75కేజీల) విభాగంలో టి.వికాస్ వెండి పతకం, అండర్-20 (55-60కేజీల) విభాగంలో సీహెచ్ మహేశ్ వెండి పతకం, అండర్-23 (50-55కేజీల) విభాగంలో కె.లక్ష్మినారాయణ వెండి పతకం సాధించారు. కన్యాకుమారిలో జరిగిన పోటీల్లో పాల్గొని పతకాలతో గురువారం రాత్రి వచ్చిన వారిని హుస్నాబాద్‌లో పలువురు ఘనస్వాగతం పలికారు. స్థానిక బస్సు డిపో రోడ్డు నుంచి అక్కన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ బొలిశెట్టి సుధాకర్, అన్వర్‌పాషా, కౌన్సిలర్లు రవీందర్, శ్రీనివాస్, రమేశ్, లక్ష్మన్, పీడీలు రాజమల్లయ్య, హనుమంతు, మల్లేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శిక్షణతో ఉపాధి అవకాశాలు



యువ కర్షకులకు ధ్రువీకరణ పత్రాల ప్రదానం

**కౌడిపల్లి:** వ్యవసాయంలో ఉచిత శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులోని బేయర్ రామానాయుడు విజ్ఞాన జ్యోతి వ్యవసాయ పాఠశాల 17వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్నాతకోత్సవానికి పాఠశాల డైరెక్టర్ అర్జున్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతికపరమైన శిక్షణ ఇవ్వడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు. ఒకప్పుడు పట్టణాల్లో ఉన్న సౌకర్యాలు ఇప్పుడు గ్రామాల్లోనూ ఉంటున్నాయని తెలిపారు. ఉచిత శిక్షణ ద్వారా యువతీ యువకులు సొంతంగా వ్యవసాయం చేయగలరని, క్షేత్రస్థాయిలో మంచి అనుభవం పొందుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయంలో పురుషులతో సమానంగా మహిళలు శిక్షణ పొందడం గొప్ప విషయమన్నారు. విజ్ఞాన జ్యోతి సలహా కమిటీ ఛైర్మన్ అచ్యుతరాం ప్రసాద్ మాట్లాడుతూ యువత పట్టుదలతో చేస్తే ఏదైనా సాధ్యమన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని మంచిస్థాయికి ఎదగాలని విజ్ఞాన జ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి శరత్‌గోపాల్ సూచించారు. ఈ సందర్భంగా ఆరు నెలల ఉచిత శిక్షణను పూర్తి చేసుకున్న 39 మందికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో బేయర్ క్రాప్ సైన్స్ ప్రతినిధి సుహాష్‌జోష్, పాఠశాల డైరెక్టర్ అర్జున్‌రావు, విజ్ఞానజ్యోతి సంస్థ ఉపాధ్యక్షులు హరిశ్చంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, మెదక్, చిన్నశంకరంపేట

**పర్వతారోహణ..** కష్టమైనదే కాదు క్లిష్టమైనది కూడా. కఠిన శిక్షణ, కఠోరసాధన, సాధించాలన్న పట్టుదల, లక్ష్యాన్ని చేరుకోవాలన్న తపన, అంతకుమించి గుండెనిండా ఆత్మవిశ్వాసం ఉంటేకాని ఇది సాధ్యం కాదు. ఎత్తైన పర్వతాలను అధిరోహిస్తే మాత్రం ఎంతో గుర్తింపు లభిస్తుంది. ఈ విషయంలో పిన్నవయసులోనే ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు పూర్ణ, ఆనంద్‌లకు వచ్చిన పేరు ప్రఖ్యాతులే ఇందుకు నిదర్శనం. వారి స్ఫూర్తితో మెతుకుసీమకు చెందిన ఓ యువకుడు దక్షిణాఫ్రికాలోని 21 వేల అడుగుల ఎత్తైన కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించేందుకు సన్నద్ధమయ్యాడు.



డార్జిలింగ్‌లో పర్వతారోహణ శిక్షణలో బస్వరాజ్

### పర్వతారోహణకు

# పూర్ణ, ఆనంద్ ప్రేరణ

### రెండేళ్లుగా మాందాపూర్ యువకుడి సాధన

### కిలిమంజారోలో మువ్వన్నెల వందనానికి పయనం

**చిన్నశంకరంపేట** మండలం తుర్కల మాందాపూర్‌కు చెందిన బస్వరాజ్‌ది వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి చదువుతో పాటు క్రీడలంటే ఎంతో ఇష్టం. ఇంటర్మీడియట్‌లో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్)లో చేరి వాలంటీరుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నాడు. క్రీడలపై ఉన్న ఆసక్తి మేరకు వ్యాయామోపాధ్యాయుడు కావాలని నిర్ణయించుకుని వ్యాయామ విద్య(బీపీఈడీ) పూర్తిచేశాడు. ఆ తర్వాత మూడేళ్లపాటు మెదక్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు(కాంట్రాక్టు)గా పనిచేశాడు. 2014లో రామాయంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోనూ పనిచేశాడు. ఆ సమయంలోనే సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఉన్నతాధికారుల సహకారంతో గురుకుల విద్యార్థులైన పూర్ణ, ఆనంద్‌లు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. పాఠశాల స్థాయిలోనే వారు ప్రపంచంలో ఎత్తైన శిఖరాన్ని విజయవంతంగా ఎక్కడం అందరినీ అమితంగా ఆకట్టుకుంది. వారి స్ఫూర్తితో తాను కూడా ఎవరెస్ట్ శిఖరం ఎక్కాలని బస్వరాజ్ నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు 2015 డిసెంబర్‌లో భువనగిరిలోని ఇండియన్ ఆర్మీ ఇనిస్టిట్యూట్‌లో పర్వతారోహణకు సంబంధించిన ప్రాథమిక శిక్షణ తీసుకున్నాడు. ఆ తర్వాత 2016లో కోల్‌కతాలోని డార్జిలింగ్‌లోని హిమాలయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటేనింగ్‌లో చేరి శిక్షణ పొందాడు. వెంటనే సిక్కిం రాష్ట్రంలోని బి.సి.రాయ్ మంచు పర్వతాన్ని అధిరోహించాడు. అనంతరం దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాలని నిర్ణయించుకుని గత ఏప్రిల్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటెనింగ్ అలైజ్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నాడు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం రోజున కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి కొందరు యువకులు వెళ్తుండగా తెలంగాణ నుంచి బస్వరాజ్ వెళ్తున్నాడు. ఈ మేరకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్నాడు. ఇటీవల హైదరాబాద్ నారాయణగూడలో వైద్యపరీక్షలు పూర్తి చేసుకున్నాడు. 15వ తేదీ పంద్రాగస్టు రోజున కిలిమంజారో పర్వతంపై భారత జాతీయ జెండా ఎగురవేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుని.. గురువారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లాడు. 14వ తేదీన పర్వతారోహణ ప్రారంభించి 15వ తేదీన కిలిమంజారో పైకి చేరి జెండా ఎగురవేస్తానని తెలిపాడు.

#### ఎవరెస్ట్ ఎక్కడం లక్ష్యం: బస్వరాజ్



పూర్ణ, ఆనంద్‌ల స్ఫూర్తితో నేను పర్వతారోహణను అభిరుచిగా మలచుకున్నాను. డార్జిలింగ్‌లో పొందిన శిక్షణతో ఎత్తైన పర్వతాలను అధిరోహించడంపై పట్టు సాధించగలిగాను. కిలిమంజారో యాత్రను ఎలాంటి ఇబ్బంది లేకుండా అధిరోహిస్తానన్న ధీమా ఉంది. 2018లో ఎవరెస్ట్ ఎక్కడం నా లక్ష్యం.

#### స్నేహితుల సహకారం..

దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతారోహణకు వెళ్లేందుకుగాను రూ.50 వేలకు పైగా ఖర్చవుతుంది. ఇందుకు అవసరమైన డబ్బును అతనే సమకూర్చుకున్నాడు. ఫొటోగ్రఫీ ద్వారా సంపాదించిన డబ్బులతో పాటు, కొందరు స్నేహితులు కూడా ఆర్థిక సహకారం అందించారని బస్వరాజ్ తెలిపాడు.


## ప్రవేశానికి గడువు పొడిగింపు

**సిద్దిపేట టౌన్:** డా. బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీలో ప్రవేశానికి గడువు పొడిగించినట్లు సిద్దిపేటలోని అధ్యయన కేంద్రం సహాయక సంచాలకురాలు రేణుకాదేవి తెలిపారు. ఈ మేరకు ఈ నెల 24వ తేదీలోగా విద్యార్థులు టీఎస్ ఆన్‌లైన్/మీసేవ కేంద్రాల్లో నగదు చెల్లించి ప్రవేశాలు పొందవచ్చన్నారు. పూర్తి వివరాలకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని అధ్యయన కేంద్రంలో లేదా 73829 29615 చరవాణిలో సంప్రదించాలన్నారు.

## వైద్యకళాశాల పేరిట నాటకాలు

### అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

### తెరాసవి జిల్లా సమన్వయకర్త మహేశ్



మాట్లాడుతున్న తెరాసవీ జిల్లా సమన్వయకర్త మేర్గు మహేశ్

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** వైద్య కళాశాల పేరిట కాంగ్రెస్ నేతలు నాటకాలు ఆడుతున్నారని తెరాసవి జిల్లా సమన్వయకర్త మేర్గు మహేశ్ ఆరోపించారు. సిద్దిపేటలోని మంత్రి తన్నీరు హరీశ్‌రావు నివాసంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సంగారెడ్డికి కేటాయించిన ప్రభుత్వ వైద్యకళాశాలను సిద్దిపేటకు తరలించారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కరీంనగర్‌కు కేటాయించిన వైద్యకళాశాలను సిద్దిపేటకు తరలించారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించడం దారుణమన్నారు. సిద్దిపేట జిల్లా ఆవిర్భావ సభలో మంత్రి హరీశ్‌రావు కోరిక మేరకు సిద్దిపేటకు వైద్యకళాశాల కేటాయించారన్నారు. ఈ విషయం తెలిసి కూడా స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. సిద్దిపేటలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక నాటకాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. జగ్గారెడ్డి దీక్షకు సంఘీభావం ప్రకటించడానికి సిద్దిపేట కాంగ్రెస్ నేతలు సంసిద్ధం అవుతుండటంపై మండిపడ్డారు. వైఖరి మార్చుకోకపోతే జనం నుంచి ఛీత్కారాలు తప్పవన్నారు. సమావేశంలో తెరాసవి నేతలు రాంమోహన్, భిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణంలో కదలిక

**(మొదటిపేజీ తరువాయి)** కార్యక్రమాల నిర్వహణకు వీలుగా దీన్ని అన్ని హంగులతో ఆదర్శంగా తీర్చిదిద్దనున్నారు. రెండు బ్లాక్‌లుగా ఇక్కడి స్థలాన్ని విభజించి సకల సౌకర్యాలతో ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని అధికారులు భావిస్తున్నారు. మొత్తం 40 పైగా కార్యాలయాలను నిర్మించనున్నారు. చుట్టూ ఆహ్లాదకర వాతావరణంతోపాటు పచ్చని చెట్లు, ఉద్యాన నిర్మాణం, పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం, క్యాంటీన్, బ్యాంకు సేవలకు అనువైన వాతావరణాన్ని ఇక్కడ కల్పించనున్నారు. ఈ దిశగా అవసరమైన పనుల్ని చేపడతామని అధికారులు అంటున్నారు. సమీపంలోనే కలెక్టరు, జేసీ, పోలీసు కమిషనరు సహా ఇతర ముఖ్య అధికారుల నివాసగృహాలను నిర్మించనున్నారు. విశాలమైన సమావేశ మందిరంతోపాటు ఆయా కార్యాలయాలకు అవసరమైన వరండాలు, గదులతో కూడిన ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేశారు. భూమి పూజ పూర్తయితే వీలైనంత తొందరగా నిర్మాణ పనుల్ని పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.



## జాప్యం... గోప్యం

**(మొదటిపేజీ తరువాయి)** దరఖాస్తులనే, ఆ తర్వాత మంజూరైన పోస్టుల భర్తీకి పరిశీలనలోకి తీసుకోవాలని నిర్దేశిత అధికారుల బృందం నిర్ణయించడం గమనార్హం. సాధారణంగా కొత్తగా పోస్టులు మంజూరైనపుడు మళ్లీ తాజాగా ప్రకటన జారీ చేస్తుంటారు. ఎక్కడైనా ఇదే జరుగుతుంది. కానీ ఇక్కడ మాత్రం కొత్త నోటిఫికేషన్ అవసరం లేదని నిర్ణయించడం గమనార్హం. తొలివిడత మొదలుకొని మిగిలిన మూడు విడతల్లో మంజూరైన మొత్తం పోస్టులను ఏప్రిల్‌లో వేసిన ప్రకటన ఆధారంగానే భర్తీ చేయాలని నిర్ణయించారు. వైద్యులు, కాపలాదారులు, కాంటింజెంట్ వర్కర్లకు సంబంధించి 31 పోస్టులకు ఏప్రిల్‌లో వేసిన ప్రకటనలో దరఖాస్తులు రాకపోవడంతో వాటికి మాత్రం మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేయాలన్న భావనకు వచ్చారు. కానీ ఏప్రిల్ తర్వాత మంజూరైన పోస్టుల భర్తీకి మళ్లీ ప్రకటన విడుదల చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ ప్రకటన కింద వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకొని, మళ్లీ కొత్త ప్రకటన జారీ చేసి దాని ఆధారంగా వచ్చే దరఖాస్తులు కూడా ప్రామాణికంగా తీసుకుని పోస్టులు భర్తీ చేస్తే బాగుండేది. అధికారులు ఈ విషయాన్ని విస్మరించడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ నెల 4వ తేదీన మిగిలిన 124 పోస్టుల భర్తీకి పాలనాధికారి వెంకటరామరెడ్డి ఆమోద ముద్ర వేశారు.

#### వెబ్‌సైట్లో ఎందుకు పెట్టలేదు..

ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగదీతలో ఆంతర్యం ఏమిటన్నది అభ్యర్థులకు అంతుపట్టడం లేదు. 4వ తేదీన పాలనాధికారి 124 పోస్టులకు ఆమోదముద్ర వేయగానే జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి సహా బృందంలోని ప్రతినిధులు వెంటనే జిల్లా అధికారిక వెబ్‌సైట్లో ఎంపిక జాబితా ప్రచురించాలి. జిల్లా కార్యాలయం ఆవరణలోనూ పెట్టాలి. కౌన్సిలింగ్ తేదీని ప్రకటించాలి. ఈ విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచుతుండడం అనుమానాలకు తావిస్తోంది. అభ్యర్థులు కార్యాలయం చుట్టూ చక్కర్లు కొట్టినా సమాధానం రావడం లేదని వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పైరవీలతో కొంతమందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం వల్లే ఈ స్థితి ఏర్పడిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో కొంతమంది పైరవీలతో ఉద్యోగాలను పొందడానికి విఫలయత్నం చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

#### అభ్యర్థులూ పారాహుషార్

ఒకసారి ఇచ్చిన ప్రకటన ఆధారంగా దరఖాస్తు చేసిన అభ్యర్థుల మెరిట్, రోస్టర్ ఆధారంగానే ఎంపిక జాబితా రూపొందించామని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మెరిట్ జాబితాతో పాటు ప్రచురించబోయే ఎంపిక జాబితాను ఆసాంతం పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇక కలెక్టర్ ప్రత్యేక నిధి ద్వారా భర్తీ చేయబోయే 66 పోస్టుల్లో రోస్టర్‌ను ప్రామాణికంగా తీసుకోకపోవడం గమనార్హం. ఓపెన్ మెరిట్ జాబితా ఆధారంగానే ఎంపిక చేశామని అధికారులు స్పష్టం చేయడం విశేషం. స్టాఫ్‌నర్సుల పోస్టుల భర్తీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వేగంగా పోస్టులు భర్తీ చేయడానికి కొత్తగా మంజూరైన వాటికి మళ్లీ ప్రత్యేకంగా ప్రకటన విడుదల చేయలేదని వైద్యారోగ్యశాఖ అధికారులంటున్నారు. ఇదే నిజమైతే నెలల తరబడి ఈ ప్రక్రియను ఎందుకు సాగదీస్తారు, పాలనాధికారి ఆమోదం తెలిపాక వెబ్‌సైట్లో పొందుపర్చడానికి వ్యవధి ఎందుకు తీసుకుంటారనేది ప్రశ్న.

#### నిబంధనల ప్రకారమే...

**- ప్రవీణ్‌చందర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి**

నిబంధనల ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేశాం. మొదట ఇచ్చిన ప్రకటన ఆధారంగా వచ్చిన దరఖాస్తులను కొత్తగా మంజూరైన పోస్టుల భర్తీకి పరిగణలోకి తీసుకున్నాం. మెరిట్, రోస్టర్ ఆధారంగానే జాబితా రూపొందించాం. పని ఒత్తిడి వల్ల వెబ్‌సైట్లో ఎంపిక జాబితా పెట్టలేదు. శుక్రవారం జిల్లా అధికారిక వెబ్‌సైట్లో నిక్షిప్తం చేస్తాం. కౌన్సిలింగ్ తేదీ ప్రకటిస్తాం. అక్రమాలు జరగలేదు.

## ఆరంభం.. ఆలస్యం

**(మొదటిపేజీ తరువాయి)** 325 పంచాయతీలకు 159 చోట్ల పనులు జరిపేందుకు పాలనాపరమైన అనుమతులు వచ్చాయి. ఇందుకోసం రూ.16.20 కోట్ల వరకు ఉపాధిహామీ ద్వారా అందించనున్నారు. ఈ జిల్లాలో 28 చోట్ల పనులు ఒకింత వేగంగా జరుగుతున్నాయి. వెల్దుర్తి, శివ్వంపేట మండలంలో ఎక్కువ గ్రామాల్లో వీటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. టేక్మాల్‌లో మూడు, కౌడిపల్లిలో రెండు పంచాయతీల్లో పనులు సాగుతున్నాయి. మిగతా మండలాల్లో మాత్రం ఊహించిన విధంగా నిర్మాణాల జోరు లేదు. సిద్దిపేట జిల్లాలో ఈ నిర్మాణాల విషయంలో ఇప్పుడున్న నిర్మాణ నమూనా స్థానంలో మరో నమూనాను ఇవ్వాలని జిల్లా అధికారులు ఉన్నతాధికారులకు విన్నవించడం వల్లే జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో మాత్రం కొన్ని పంచాయతీల్లో ఇప్పటికే కొన్నిచోట్ల నిర్మాణాలు ప్రారంభించారు. మొత్తమ్మీద రెండు జిల్లాల పరిధిలో మంజూరైన 492 వైకుంఠధామాల్లో ఒక్కటి కూడా పూర్తవలేదు.


**నిర్లక్ష్యమేలా...** తరచూ సమీక్షలు, సమావేశాల్ని నిర్వహిస్తూ మంత్రి, ఉపసభాపతి, పాలనాధికారులు వీటి విషయంలో శ్రద్ధ చూపించాలని గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు పలుసార్లు విన్నపించారు. ఇప్పటికే సిద్దిపేట జిల్లా కేంద్రంలో రెండుచోట్ల, గజ్వేల్‌లో ఒకచోట వైకుంఠధామాన్ని రెండేళ్ల కిందటే ఆదర్శంగా నిర్మించారు. వీటి మాదిరిగానే అన్ని గ్రామాల్లో ఇవి వినియోగంలోకి రావాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ ద్వారా వీటి కోసం ప్రత్యేక చొరవను చూపిస్తున్నారు. దీనివల్ల ఉపాధి కూలీలకు పని దొరకడంతోపాటు గ్రామాల్లోని అన్నివర్గాల వారికి ఇవి అంతిమయాత్ర సమయంలో ఉపయోగపడనున్నాయి. సుమారు 10 గుంటల స్థలంలో శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ, ఆరు స్నానపు గదులు, దహనపు గద్దె, వేచి ఉండే గది, కార్యాలయ నిర్మాణాలు చేపట్టాలని భావించారు. రెవెన్యూ అధికారులు స్థలాలను చూపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు నిర్మాణ సమయంలో నిధులు త్వరితగతిన వస్తాయో.. రావోననే సంశయంతో కొన్నిచోట్ల వెనుకడుగు వేస్తున్నట్లు తెలిసింది. అక్కడక్కడ ఎదురవుతున్న స్థల సమస్యలకు కూడా ఉన్నతాధికారుల చొరవతో పరిష్కారమార్గాలు దొరికాయి. అయినా అక్కడక్కడ నిర్మాణ తీరులో నిర్లక్ష్యం కనిపిస్తోంది.

**అధికారులు ఏమన్నారంటే...** మెదక్ జిల్లాలో పనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నామని మెదక్ డీఆర్డీవో సీతారామారావు అన్నారు. ఇటీవల పలు గ్రామాల్లో పనులు వేగంగా సాగుతున్నాయని, గ్రామాల్లోని ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామని, తరచూ పర్యవేక్షణలతో వీటి ప్రగతిని సమీక్షిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట డీఆర్డీవో ఏపీడీ స్వామి మాట్లాడుతూ జిల్లాలో పనుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చామని చెప్పారు. వీటి నిర్మాణం విషయంలో ప్రగతిని చూపించనున్నామని చెప్పారు.


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

# శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని






పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతి


ఎంపీ కవితతో మంత్రి పోచారం


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు


ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు



ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

# ధరఖాస్తు.. భారం మస్తు!



**ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి.. ఆపై చదువులకు దరఖాస్తు చేసుకోవడం నుంచి కళాశాలలో చేరడం వరకు ఆర్థికంగా చాలా భారం మోయాల్సి వస్తోంది. కోర్సు ఫీజుల కంటే అభ్యర్థులకు ఈ ఖర్చులే భారీగా ఉంటున్నాయి. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఏకరూప ప్రవేశ పరీక్ష వంటిది నిర్వహించి అందులో ర్యాంకు ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలనే ప్రతిపాదన ఉన్నా.. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో ఆయా వర్సిటీలు నిర్వహించే పరీక్షలకు అభ్యర్థులు చదవడం, రాయడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దీనికి తోడు ఆర్థికంగా చాలా వ్యయప్రయాసలకు లోనవుతున్నారు.**

- **రిజిస్ట్రేషన్ పేరుతో రూ.వెయ్యి వసూలు**
- **సీటు రాకున్నా ఆవేవీ వెనక్కిరావు**
- **వసూళ్లపైనే వర్సిటీల దృష్టి**
- **కోర్సు ఫీజుకంటే ఈ ఖర్చులే ఎక్కువ**
- **ఆవేదన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు**




ఈనాడు, హైదరాబాద్

ఉన్నత విద్యను అందించే ప్రభుత్వ వర్సిటీలు పలు దశల్లో విద్యార్థుల నుంచి నగదు వసూళ్లే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయనే విమర్శ గుప్పుమంటోంది. చాలామంది విద్యార్థులు ఏ విశ్వవిద్యాలయంలో సీటు వస్తుందో తెలియక అన్ని ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. ఒకొక్క ప్రవేశ పరీక్షకు రూ.800 - రూ.1000 వరకు దరఖాస్తు ఫీజు ఉంటోంది. ఆన్‌లైన్‌లోనే ఈ మొత్తాన్ని విద్యార్థులు చెల్లిస్తున్నారు. ఈ దరఖాస్తుతోపాటు అభ్యర్థులు ఆయా ధ్రువపత్రాలు, అభ్యర్థుల చిత్రాలు అప్‌లోడ్ చేయడానికి రూ.200 నుంచి రూ.300 వరకు ఖర్చు అవుతోంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు.. రిజిస్ట్రేషన్ పేరుతో మళ్లీ రూ.వెయ్యి చెల్లించాల్సి ఉంటోంది. వెనకబడిన వర్గాల వారికి రూ.500 వరకు ఉంటోంది. ఎవరినీ వదలకుండా ప్రతి అభ్యర్థి నుంచి రిజిస్ట్రేషన్ పేరుతో నగదు వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన మొత్తం ఏదీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. అభ్యర్థులు ఒకే వర్సిటీలో పలు కోర్సులకు సంబంధించి ప్రవేశ పరీక్ష రాస్తే అన్ని దరఖాస్తులకు ఫీజు వేర్వేరుగా కట్టాల్సిందే. అదేతీరులో కౌన్సెలింగ్ సమయంలోను అన్ని విభాగాలకు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాల్సిందే. ఇలా విశ్వవిద్యాలయాలు నిలువుదోపిడీకి పాల్పడుతున్నాయని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సీట్ల సంఖ్యతో పొంతన లేకుండా ఆహ్వానం..

వర్సిటీలో ఒకొక్క విభాగానికి 20 సీట్లు ఉన్నాయనుకుంటూ వాటికి పోటీపడుతూ 500 మంది వరకు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఉత్తీర్ణత మార్కులు దాదాపు 80శాతం మంది సాధిస్తున్నారు. వీరందరికీ ఆయా వర్సిటీలు కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నాయి. వచ్చిన వెంటనే మొదటే అభ్యర్థులు రూ.వెయ్యి కట్టి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధన పెడుతున్నాయి. సీటు వస్తుందన్న భరోసా లేకుండానే ఈ నగదు వసూలు చేస్తున్నాయి. ఉన్న 20 సీట్లకు సుమారు 400 మందికి ఆహ్వానాలు పంపించి వర్సిటీలు సొమ్ముచేసుకుంటున్నాయి. సీటు రాదని తెలినా అందరినీ ఆహ్వానించడంపై అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీటు దక్కిన తర్వాత ధ్రువపత్రాలు పరిశీలించి రిజిస్ట్రేషన్ తదితర ఖర్చులు తీసుకుంటే బాగుంటుందని వారు సూచిస్తున్నారు. ఈ ఖర్చులేవీ వెనక్కి ఇవ్వకుండా వర్సిటీలు అభ్యర్థుల నుంచి దోపిడీకి పాల్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఖర్చుతో సంబంధం లేకుండా వసూళ్లు..

ప్రవేశ పరీక్ష నిర్వహణకు, ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ తదితర ప్రక్రియలకు వర్సిటీలకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కతేల్చడం లేదు. వీటి ఖర్చులు పేరుతో భారీగా అభ్యర్థుల నుంచి వసూళ్లకు పలు వర్సిటీలు పాల్పడుతున్నాయి. పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహణలకు ఎంత ఖర్చు అవుతుందో దానికి కాస్త అటూఇటూ నగదు వసూలు చేయకుండా పదిరెట్లు వరకు తీసుకుంటున్నాయని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు జేఎన్ఏఎఫ్ఏయూ ఆగస్టు 8 నుంచి 11 వరకు కౌన్సెలింగ్‌లను నిర్వహిస్తోంది. కొన్ని విభాగాల్లో చాలా తక్కువ సీట్లు మాత్రమే ఉన్నాయి. అయినా 300కు పైగా అభ్యర్థులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. వారి నుంచి ఆదిలోనే రూ.వెయ్యి చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు. సీటు రాకపోయినా ఈ నగదు వెనక్కిరాదంటూ అధికారులు చెప్పడంతో పలువురు ఆభ్యర్థులు వర్సిటీ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేతీరులో నగరంలోని పలు ప్రభుత్వ వర్సిటీలు వసూళ్లకు పాల్పడుతున్నాయని విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు. విద్యార్థుల ప్రవేశ పరీక్షలకే ఎక్కువ ఖర్చుపెట్టాల్సి వస్తోందని, దీనిపై ప్రభుత్వం స్పందించి వర్సిటీలు ఈ తరహా వసూళ్లకు పాల్పడకుండా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

*● ఒకొక్క వర్సిటీకి సగటున 2వేల దరఖాస్తులు వచ్చాయనుకుంటే ఒకొక్క అభ్యర్థి నుంచి రూ.1000 చొప్పున మొత్తం రూ.20 లక్షలు ఆదాయం సమకూరుతోంది. కౌన్సెలింగ్ పేరుతో అభ్యర్థుల నుంచి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.వెయ్యి వసూలు చేస్తున్నాయి. ఇలా ఒకొక్క వర్సిటీకి దాదాపు రూ.15లక్షల పైచిలుకు ఆదాయం లభిస్తోంది.*

*● ఇంటర్ పూర్తి చేసిన ప్రతి అభ్యర్థి దాదాపు అయిదు నుంచి పది ప్రవేశ పరీక్షలు రాస్తున్నాడు. దరఖాస్తు, కౌన్సెలింగ్ తదితరాలన్నింటికీ ఒకొక్క పరీక్షకు రూ.3వేలు వరకు ఖర్చు చేస్తున్నాడు. అంటే పది పరీక్షలు రాసాడనుకుంటే అభ్యర్థికి కేవలం ప్రవేశ పరీక్షల ఖర్చు రూ.30వేలు అవుతోంది. ఇవేవీ వెనక్కిరావు. సీటు వచ్చిన తర్వాత ఆ కోర్సు ఫీజు అదనం.*

*● అన్ని ప్రభుత్వ వర్సిటీలు యూజీ కోర్సులన్నింటికీ ఒకే పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. అది అమలుకు నోచుకోవట్లేదు. దీంతో విద్యార్థులు ఆయా పరీక్షలకు సన్నద్ధమవుతూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. దూరప్రాంతాల్లో ఉండేవారు వ్యయప్రయాసలకు గురై పరీక్షలకు హాజరుకావాల్సి వస్తోంది.*

**ఉదాహరణకు జేఎన్ఏఎఫ్ఏయూలో సీట్లు, అభ్యర్థులకు ఆహ్వానాలు పంపిన సమాచారం ఇలా..**

| కోర్సు | రెగ్యులర్ సీట్లు | ఎస్ఎస్ఎస్ సీట్లు | అభ్యర్థులకు ఆహ్వానం |
|---|---|---|---|
| బీఎఫ్ఏ(అప్లైడ్ ఆర్ట్, పెయింటింగ్, స్లల్కప్చర్, యానిమేషన్) | 65 | 100 | 516 |
| బీఎఫ్ఏ(ఫొటోగ్రఫీ) | 30 | 15 | 303 |
| బి.డిజైన్(ఇంటీరియర్ డిసైన్) | - | 60 | 185 |

### దరఖాస్తుల తోనే భారీ ఆదాయం..

హైదరాబాద్‌లో జేఎన్ఏఎఫ్ఏయూ, జేఎన్‌టీయూ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఉస్మానియా తదితర ప్రభుత్వ వర్సిటీలున్నాయి. ఇవన్నీ యూజీ, పీజీ కోర్సుల భర్తీలకు ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల నుంచి దరఖాస్తు రూపంలో ఫీజు వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులు ఆయా వర్సిటీలు ఒక్కొక్క విధంగా వసూలు చేస్తున్నాయి. అలాగే కొన్ని వర్సిటీలు కౌన్సెలింగ్‌లకు రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయట్లేదు. కొన్ని మాత్రం భారీగా వసూలు చేస్తున్నాయి. చాలామంది అభ్యర్థులు ఎక్కడ సీటు వస్తుందో స్పష్టతలేకపోవడంతో పలు పరీక్షలు రాస్తున్నారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ పేరుతో రిజిస్ట్రేషన్ అంటూ మళ్లీ కొన్ని వర్సిటీలు రుసుము వసూలు చేస్తున్నాయి. ఈ ఫీజులేవీ అభ్యర్థులకు వెనక్కి ఇవ్వట్లేదు. సీటు రాకపోయినా ఈ మొత్తం ఎందుకు వెనక్కి ఇవ్వరని పలువురు అభ్యర్థులు వర్సిటీల అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. అయినా, వీరి ఆవేదన వర్సిటీలు పట్టించుకోవట్లేదు.

## మాదక ద్రవ్యాలపై..
# రైల్వే పోలీసుల నిఘా

- **గుట్టుచప్పుడు కాకుండా రైళ్లలో తరలుతున్న వైనం**
- **స్పెషల్ డ్రైవ్‌లో 783 కిలోల గంజాయి పట్టివేత**

న్యూస్‌టుడే, కాచిగూడ


జాగిలంతో తనిఖీ చేస్తున్న పోలీసులు

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై రైల్వే పోలీసులు దృష్టి సారించారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు ఎంపిక చేసుకున్న కొన్ని ప్యాసింజర్ రైళ్ల ద్వారా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను కొందరు గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న వైనం వారి దృష్టికి వచ్చింది. రోడ్డు మార్గంలో చెక్‌పోస్టులతోపాటు పోలీసుల తనిఖీలు, నిఘా అధికంగా ఉండటం వల్ల అక్రమార్కులు గంజాయి తరలింపునకు రైలు మార్గాన్ని ఎంచుకున్నారు. బ్యాగులలో గంజాయి పెట్టుకుని సామాన్య ప్రయాణికుల తరహాలో తరలిస్తున్నారు. వ్యాపారులు అక్రమ రవాణాకు అమాయకులను వినియోగించుకుంటున్నారు. వారికి డబ్బు ఆశ చూపి ఫలానా చోట అందజేయాలని పంపిస్తున్నారు. రైల్వే పోలీసులకు పట్టుబడుతున్న వారిలో ఇలాంటి వారే అధికంగా ఉంటున్నారు. తెలంగాణలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సినీ రంగ ప్రముఖుల వినియోగం నేపథ్యంలో రైల్వే పోలీసులు వాటికి అడ్డుకట్ట వేయడానికి జులై 17న స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇది సత్ఫలితాన్ని ఇచ్చింది.

### ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో గంజాయిని సాగు చేస్తున్నారు. అక్రమార్కులు అక్కడ కిలో గంజాయిని రూ.1000 నుంచి రూ. 2000 వరకు కొనుగోలు చేస్తున్నారు. అక్కడి నుంచి గంజాయిని రైళ్ల ద్వారా నగరం మీదుగా ముంబయి, పుణె, దిల్లీకి తరలిస్తున్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. అక్కడ గంజాయికి ఉన్న డిమాండ్‌ను బట్టి కిలో రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తున్నారు. గంజాయి రవాణాకు అమాయకులకు డబ్బును ఎరగా వేస్తున్నారు. గంజాయి బ్యాగులను తీసుకెళ్లి తాము చెప్పిన చోట ఇచ్చి వచ్చినందుకు ఒక్కొక్కరికి రూ.2 వేల వరకు ఇస్తున్నట్లు కాచిగూడలోని రైల్వే హైదరాబాద్ లైన్ పోలీసులకు వికారాబాద్ వద్ద గత నెల 20న పట్టుబడ్డ ఒడిశాలోని బరంపురానికి చెందిన దంపతులు బంకుల్ బెహరా(40)-సౌజని(30) విచారణలో వెల్లడించారు. వారి నుంచి 32 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఒడిశాలోని బరంపురం నుంచి పుణెకు వీరు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారు.

**మూడేళ్లలో 2,528 కిలోలు స్వాధీనం:** రైల్వే పోలీసులు 2015 నుంచి 2017 వరకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న 94 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై 62 కేసులు నమోదు చేశారు. వారి నుంచి 2,528.63 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ. 2.52 కోట్లు ఉంటుందని రైల్వే పోలీసుల అంచనా.

### పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల ద్వారా

రైళ్లలో తీసుకెళితే ఎవరూ గుర్తించరనే దీమాతో గంజాయిని లగేజీ బ్యాగులలో పెట్టి రవాణా చేస్తున్నారు. దీంతో రైల్వే పోలీసులు కోణార్క్, లోక్‌మాన్య తిలక్, గోదావరి, గౌతమి, దేవగిరి, నవజీవన్, విశాఖ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు నాందేడ్ తదితర ప్యాసింజర్ రైళ్లపై దృష్టి కేంద్రీకరించారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ పరిధిలో 12 ప్రత్యేక రైల్వే పోలీస్ తనిఖీ, నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లో రెండు, కాచిగూడలో ఒకటి, నాంపల్లిలో ఒకటి మొత్తం నాలుగు బృందాలు పనిచేస్తున్నాయి. వికారాబాద్, వరంగల్, కాజీపేట, నిజామాబాద్, బాసర, ఖమ్మం, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో కూడా రైల్వే పోలీస్ బృందాలు రైళ్లలో సోదాలు చేస్తున్నాయి. జులై 17 నుంచి ఆగస్టు 8 వరకు 15 కేసుల్లో 783 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 28 మందిని అదుపులోకి తీసుకున్నారు.

### *చాలా వరకు అరికట్టాం : ఎస్.రాజేంద్రప్రసాద్, ఇంఛార్జి రైల్వే ఎస్పీ, సికింద్రాబాద్*

గతంతో పోల్చుకుంటే గంజాయి అక్రమ రవాణాను చాలా వరకు అరికట్టాం. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గంజాయి సాగుచేసి అక్కడి నుంచి నగరం మీదుగా రైళ్లలో తరలిస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైళ్లలో నిఘా తీవ్రతరం చేశాం. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నాం. గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడానికి కృషి చేస్తున్నాం.

| సంవత్సరం | కేసులు | పట్టుబడ్డ నిందితులు | స్వాధీనం చేసుకున్న గంజాయి |
|---|---|---|---|
| 2015 | 16 | 22 మంది | 719 కిలోలు |
| 2016 | 20 | 34 మంది | 731.63 కిలోలు |
| 2017 (జులై 31 వరకు..) | 26 | 38 మంది | 1,078 కిలోలు |



కార్పొరేటుకు ధీటుగా సూపర్‌స్పెషాలిటీ దిశగా గాంధీ ఆసుపత్రికి వడివడిగా అడుగులేస్తుండడం పేద ప్రజలకు తీపి కబురే. ఆసుపత్రిలో రోజురోజుకి వసతులు, అత్యాధునిక వైద్య పరికరాలు సమకూరుతున్నా సిబ్బంది కొరత మాత్రం తీరడంలేదు. ఈ సమస్యను కూడా పాలకవర్గం అధిగమిస్తే పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# వసతులు మెరుగు... సిబ్బంది తరుగు

- 'గాంధీ'లో సరిపడా లేని వైద్య సిబ్బంది
- ప్రతిపాదనలు పంపినా స్పందన కరవు
- నియామకాలు చేపడితే మరింత చక్కటి సేవలు

| ఇదీ ప్రస్తుత స్వరూపం | | | | | |
|---|---|---|---|---|---|
| | 2000 మొత్తం పడకలు | 3000 రోజూ ఓపీ రోగులు | 200 ఇన్‌పేషెంట్లు | 50 పెద్ద శస్త్రచికిత్సలు | 150 చిన్న శస్త్రచికిత్సలు |

న్యూస్‌టుడే, గాంధీ ఆసుపత్రి

గాంధీ ఆసుపత్రిలో అన్ని స్థాయిల సిబ్బందిని నియమించాల్సిన అంశం ఇప్పుడు అనివార్యమైంది. ఏఏ విభాగాల్లో ఎంత మేరకు సిబ్బంది అవసరమో జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి ఆసుపత్రి పాలనాయంత్రాంగం నివేదించినా ఇప్పటివరకు స్పందన కరవైంది. గతంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా సిబ్బంది ఎంతమంది కావాలో జాబితాను పంపాలని ఆదేశించడంతో యంత్రాంగం ఓ జాబితాను తయారుచేసి పంపించింది. ప్రస్తుతం రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారు.. ఎంత మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ఎంత మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారు.. వైద్యులు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలను బేరీజు వేసిన ఆసుపత్రి పాలక వర్గం పెరిగిన అవసరాలకు అనుగుణంగా అదనంగా ఇంకెందరు కావాలనే అంశంపై తీవ్రంగా చర్చించి ఓ జాబితాను రూపొందించి డీఎంఈకి నివేదించారు.

### ఉన్నవారితోనే నెట్టుకుపోమనే యత్నం

అత్యవసర విభాగం భవనంలోని మూడో అంతస్తులో కొత్తగా అందుబాటులోకి వచ్చిన 65 పడకల ఐసీయూ వార్డుకు వైద్య సిబ్బంది ప్రత్యేకంగా అవసరం ఉంటుంది. కొత్తగా ఎవర్నీ నియమించకపోవడంతో ఉన్న వారిలోంచే కొంతమందిని ఎంపికచేసి కొత్త వార్డులో నియమించారు. అత్యవసర విభాగానికి అనుబంధంగా కొనసాగుతున్న టీఎంటీ, ఐసీయూ వార్డులో పనిచేసే వైద్యులు, నర్సులు, వార్డు బాయ్‌లను కొత్త వార్డులోకి తరలించారు. అత్యవసర విభాగంలో రోగిని పరీక్షించాక ఐసీయూ అవసరమైన రోగులను ఎలాగూ అక్కడికే పంపించనున్న దృష్ట్యా కింద నున్న అన్ని స్థాయిల సిబ్బందిని పైకి తరలించారు. అదే విధంగా ప్రధాన భవనంలోని ఐసీయూ, ఆర్ఐసీయూ విభాగాల్లో పనిచేసే సిబ్బందినికూడా కొత్త వారికే తరలించారు. ఎంత సర్దుబాటుచేసినా ఇంకా కొత్త వార్డుకు సిబ్బంది అవసరం ఉంది. ఆసుపత్రి పాలక వర్గాలు నిర్ణయించిన ప్రకారం ప్రతి పడకకు ఓ నర్సు మూడు షిఫ్టుల్లో కావాలి. సహాయకులుగా అదనపు సిబ్బంది అవసరం. సూపర్‌స్పెషాలిటీ విభాగాలతోపాటు, ఇతర ముఖ్య విభాగాల నుంచి ఒక్కో వైద్యుడు, మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించాలి. వీరందరినీ ఇక్కడే అట్టిపెట్టినా మిగతా వార్డులు, ఓపీల్లో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మొత్తానికి అవసరమైన వైద్యసిబ్బందిని ఎంత త్వరగా నియమిస్తే అంత మెరుగైనే సేవలు రోగులకు అందుతాయి. లేదంటే మళ్లీ పాతకథే మొదలవుతుందనే విమర్శలు ఆసుపత్రి వైద్యుల నుంచే వ్యక్తమవుతుండడం గమనార్హం.

| ఉద్యోగుల వివరాలు | |
|---|---|
| వైద్యులు | 230 |
| నర్సులు | 450 |
| సిబ్బంది | 400 |
| పారిశుద్ధ్య సిబ్బంది | 250 |
| సెక్యూరిటీ గార్డులు | 90 |

| అధికారుల జాబితా ప్రకారం సిబ్బంది అవసరం | |
|---|---|
| వైద్యులు | 200 |
| నర్సులు | 250 |
| సిబ్బంది | 160 |
| పారిశుద్ధ్యం | 901 |
| సెక్యూరిటీ | 213 |

### 2008 నుంచి నియామకాల్లేవు

గాంధీలో వెయ్యి పడకల సామర్థ్యం ఉన్నప్పుడు వైద్యులతోపాటు అన్ని స్థాయిల సిబ్బంది 909 మందిని నియమించారు. ఆ తర్వాత 2008 వరకు ఏవైనా ఖాళీలు ఏర్పడితే భర్తీచేశారుగానీ, ఆ తర్వాత ఆ ప్రక్రియనే ఆపేశారు. ఎప్పుడో నియమించిన 909 ప్రభుత్వ ఉద్యోగుల్లో ఇప్పుడు కేవలం 581 మంది మాత్రమే ఉన్నారు. ఆ తర్వాత ఏ స్థాయి ఉద్యోగులు, సిబ్బంది అవసరమున్నా పొరుగు సేవల ద్వారానే నియమిస్తూ వస్తున్నారు. నర్సులు, నాలుగో తరగతి సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, సెక్యూరిటీ విభాగాల్లో పొరుగు సేవలను వినియోగించుకుంటున్నారు. కేవలం వెయ్యి పడకలకే 909 మంది సిబ్బందిని నియమించిన ప్రభుత్వం ప్రస్తుతం 2 వేల పడకలకుగాను భారీగానే వైద్యులు, ఉద్యోగ సిబ్బందిని నియమించాలిన విషయం సుస్పష్టం. ఆసుపత్రిలో చోరీలు, నమ్మించి నగలు అపహరించడాలు, ఇష్టారీతిన విధులు నిర్వహించడం తదితర సంఘటనలు చోటుచేసుకోవడంలో ఆంతర్యం ఏమంటే సరిపడా సిబ్బందిలేక, ఉన్నవారుకూడా బాధ్యతగా విధులు నిర్వహించని కారణంగా తలెత్తుతున్నాయనేది కాదనలేని సత్యం. వీటన్నింటినీ లోతుగా ఆలోచించిన ఆసుపత్రి యంత్రాంగం ఆ మేరకు ఎంతమంది కావాలో నివేదికను రూపొందించి అందజేసింది.



65 పడకలతో ఏర్పాటు చేసిన ఐసీయూ వార్డు



# ఓటీపీ రాకుండానే ఖాతా ఖాళీ!

● విదేశాల్లో కార్డుతో లావాదేవీలు నిర్వహించే అవకాశం లేకుండా ఉండేందుకు 'ఇంటర్నేషనల్' ఆప్షన్‌ను డిసేబుల్ చేయాలని జారీ సంస్థలకు ముందే చెప్పొచ్చు. అవసరమైనప్పుడు తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనూ దీన్ని డిసేబుల్ చేసుకొనే వీలుంది.

- సైబర్ మోసాల్లో కొత్త తరహా నేరం
- ఖాతాదారుడికి తెలియకుండా స్వాహా
- విదేశాల్లో లావాదేవీలతో ఎత్తుగడలు
- పోలీసులకు 10 రోజుల్లో 8 ఫిర్యాదులు

ఈనాడు, హైదరాబాద్

శ్రీనివాస్ ఓ ప్రముఖ సంస్థలో ఉన్నతోద్యోగి. ఆయన గతంలో ఓ బ్యాంకు క్రెడిట్‌కార్డును తీసుకున్నారు. ఆ కార్డు వాడకం పరిమితి రూ.2.6 లక్షలు. దాని నుంచి అప్పటికే సుమారు రూ.60 వేల వరకు ఆయన లావాదేవీలు నిర్వహించారు. అనూహ్యంగా శ్రీనివాస్ ప్రమేయం లేకుండానే అదే కార్డు ద్వారా రూ.2.6 లక్షల వరకు లావాదేవీలు జరిగినట్లు స్టేట్‌మెంట్ రావడంతో అవాక్కయ్యారు. ఓటీపీ రాకుండా లావాదేవీలు జరగడం.. కార్డులో ఉన్న నగదు కంటే మరో రూ.60 వేలు ఎక్కువగా కొనుగోళ్లు జరగడం ఆయన్ని విస్మయపరిచింది. బ్యాంకు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో రాచకొండ పోలీసులను ఆశ్రయించారు. సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'డెబిట్ లేదా క్రెడిట్ కార్డులతో లావాదేవీలు నిర్వహిస్తే సాధారణంగా సంబంధిత ఖాతాదారుడికి వన్ టైం పాస్‌వర్డ్(ఓటీపీ) వస్తుంది. ఆ సంఖ్యను నమోదు చేస్తేనే లావాదేవీ పూర్తవుతుంది. ఆ సంఖ్య ఎలాగూ బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసి ఉన్న చరవాణికే వస్తుంది కాబట్టి ఇతరులకు తెలిసే అవకాశం లేదు. కార్డు పిన్ నంబర్‌తోపాటు ఓటీపీని ఇతరులకు చెప్పకపోతే మోసానికి గురయ్యే అవకాశం లేదు...' సైబర్ నేరాలకు సంబంధించి ఇప్పటి వరకు వినియోగదారులకు తెలిసింది ఇంత వరకే. కానీ తరచూ కొత్త తరహా మోసాలతో బురిడీ కొట్టిస్తున్న సైబర్ నేరగాళ్లు తాజాగా మరో ఎత్తుగడతో స్వాహా పర్వానికి తెర లేపారు. వినియోగదారుడి చరవాణికి ఓటీపీ రాకుండానే ఖాతా ఖాళీ చేసే వారి పన్నాగాలు కార్డుదారుల్లో కలవరం పుట్టిస్తున్నాయి.

### మోసం ఎలా జరుగుతోందంటే..

సాధారణంగా కార్డు ద్వారా లావాదేవీ నిర్వహించాలంటే పాయింట్ ఆఫ్ సేల్(పీవోఎస్) యంత్రంలో కార్డును స్వైప్ చేయాల్సి ఉంటుంది. అలా స్వైప్ చేసిన తర్వాత పిన్ నంబర్‌ను ఎంటర్ చేయడంతో లావాదేవీ పూర్తవుతుంది. ఒక వేళ కార్డు లేకున్నా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం ద్వారానూ లావాదేవీలను నిర్వహించవచ్చనే విషయం అందరికీ తెలిసిందే. ఈ తరహా లావాదేవీలతోనే నేరగాళ్లు స్వాహా పర్వానికి తెగబడుతున్నారు. కార్డు నంబరు, సీవీవీ నంబరు, కార్డు గడువు తేదీ.. తదితర వివరాలను తస్కరించి లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఈ వివరాలను నమోదు చేసి లావాదేవీ నిర్వహించినప్పుడూ కార్డుదారుడి చరవాణికి ఓటీపీ నంబరు వస్తుంది. ఆ నంబరు నమోదు చేస్తేనే లావాదేవీ పూర్తవుతుంది. ఇక్కడే కొన్ని లొసుగులను నేరగాళ్లు ఆసరాగా చేసుకొంటున్నారు. సాధారణంగా దేశంలో ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్ లావాదేవీ నిర్వహిస్తే ఇలా చరవాణికి ఓటీపీ వస్తుంది. ఇక్కడి కార్డు వివరాలతో విదేశాల నుంచి నిర్వహిస్తే ఓటీపీ వచ్చే అవకాశం లేనే లేదు. దీని ఆధారంగానే నేరగాళ్లు విదేశాల్లో ఈ పని చేస్తూ ఖాతా నుంచి నగదు కాజేస్తున్నారు. కార్డుదారుడి చెల్లింపుల చరిత్ర బాగున్నట్లయితే ఒక్కోసారి కార్డులో మిగిలి ఉన్న మొత్తం కంటే ఎక్కువగా కొనుగోళ్లు జరిపేందుకూ ఆయా బ్యాంకులు అనుమతిస్తాయి. శ్రీనివాస్ విషయంలోనూ ఇలాగే జరిగింది. ఇంచుమించు ఇదే తరహాలో గత పది రోజుల వ్యవధిలో 8 కేసులు నమోదయ్యాయని రాచకొండ పోలీసులు తెలిపారు.

### డార్క్‌నెట్ సైట్లలో వివరాల అమ్మకం

విదేశాల్లో ఉండే నేరగాళ్లకు ఇక్కడి కార్డుల వివరాలు ఎలా అందుతున్నాయనే విషయం సైబర్‌క్రైమ్ పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. సాధారణంగా పెట్రోల్‌బంక్ల్లో, రెస్టారెంట్లలో, షాపింగ్‌మాళ్లలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఈ వివరాలను కాజేస్తున్నారు. ఒక్కోసారి కార్డును స్వైప్ చేసేటప్పుడు పీవోఎస్ యంత్రం లోపల ఉందనో, దూరంగా ఉందనో చెబుతున్నారు. కార్డును స్వైప్ చేసుకొస్తామని చెబుతూ పిన్ నంబరును తెలుసుకొంటున్నారు. కార్డు నంబరు, సీవీవీ నంబరు, ఎక్స్‌పైరీ తేదీ వివరాలు ఎలాగూ రాసి ఉంటాయి కాబట్టి పిన్ నంబరు ఒక్కటి తెలుసుకుంటే చాలు క్లోనింగ్ ప్రక్రియ ద్వారా కొత్తది సృష్టించేందుకు అవకాశమేర్పడుతుంది. అలా కొత్త కార్డులో నగదు కాజేస్తున్నారు. ఒకవేళ పిన్ నంబరు తెలుసుకోకున్నా.. కార్డునంబరు, సీవీవీ నంబరు, గడువు తేదీ తెలిసినా విదేశాల నుంచి అదే కార్డు వివరాలతో ఆన్‌లైన్‌లో లావాదేవీ నిర్వహించేందుకు ఎలాగూ అవకాశముంటుంది. తర్వాత ఆ వివరాలను డార్క్‌నెట్ సైట్లలో విక్రయానికి పెడుతున్నారు. విదేశీ ముఠాలు బిట్‌కాయిన్(ఊహాజనిత కరెన్సీ) రూపంలో కొంత చెల్లించి ఆ వివరాలను కొనుగోలు చేస్తున్నాయి.

### స్వైపింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండండి

**–రియాజుద్దీన్, సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్, రాచకొండ**

క్రెడిట్, డెబిట్‌కార్డులను స్వైప్ చేసేటప్పుడు నిక్కచ్చిగా ఉండాలి. పీవోఎస్ యంత్రంలో స్వైప్ చేస్తామంటూ కార్డును లోపలికి తీసుకెళ్తామంటే అంగీకరించొద్దు. యంత్రాన్ని అక్కడికే తీసుకురావాలని స్పష్టంచేయాలి. అలా కుదరకపోతే యంత్రం ఉన్న చోటకే స్వయంగా వెళ్లాలి. ● కార్డుల పిన్ నంబర్లను తరచూ మార్చాలి. పెద్ద లావాదేవీ నిర్వహించిన ప్రతీసారి పిన్ నంబరు మార్చితే మరీ మంచిది. ● కొన్ని బ్యాంకులు సొంతంగా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకొన్నాయి. అలాంటి బ్యాంకుల నుంచి కార్డులు తీసుకోవడం ఉత్తమం.

## రచనల ముద్రణకు రూ.8.50 లక్షల ఆర్థిక సహాయం

**నారాయణగూడ, న్యూస్‌టుడే:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో రచనలు చేసిన 78మంది రచయితలకు గ్రంథముద్రణ ఆర్థికసహాయ పథకం కింద రూ.8.50లక్షలను ప్రకటించింది. ప్రటా విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విబాగం నుంచి రచయితలకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ ఏడాదికిగాను హైదరాబాద్ నుంచి 25మందికి, రంగారెడ్డిలో 7, మెదక్ 8, కరీంనగర్ 3, నిజామాబాద్ 3, ఆదిలాబాద్ 7, వరంగల్ 10, ఖమ్మం 3, నల్గొండ 6, మహబూబ్‌నగర్ నుంచి ఆరుగురికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వర్సిటీ ప్రకటించింది. పూర్తి వివరాలకు రచయితలు 040-23231003 ఫోన్ నెంబరులో సంప్రదించాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.సత్తిరెడ్డి పేర్కొన్నారు.

## మళ్లీ వచ్చింది గగన విహారం



హైదరాబాద్ : సెలవు దొరికితే ఆటవిడుపు కోరుకునే నగర వాసులకు వారాంతంతో పాటు.. పంద్రాగస్టు పండగ వచ్చింది. వరుస సెలవుల్లో ఎలా ఉల్లాసంగా గడపాలా అని ఆలోచించే వారికి తెలంగాణ పర్యాటక శాఖ మళ్లీ జాయ్‌రైడ్‌ను అందుబాటులోకి తెచ్చింది. గగనం నుంచి నగరాన్ని చూసే అవకాశం కల్పిస్తోంది. ఈ నెల 15 వరకు హెలికాప్టర్ జాయ్‌రైడ్ అందుబాటులో ఉంటుంది. ఆకాశం నుంచి హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధవిగ్రహం చూసి, బిర్లామందిర్‌ను చుట్టొచ్చి.. చార్మినార్ దాకా వెళ్లి పాతబస్తీని చూసిరావచ్చు. జలవిహార్‌కు చేరువలోని హెలిప్యాడ్‌కు వెళ్తే సరికొత్త అనుభూతులను అందివ్వడానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి.

# జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

# 'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?

## సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

**1.** 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

**2.** బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

**3.** రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

**4.** రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

**5.** బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

**6.** 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

**7.** భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

**8.** ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

**9.** భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

**10.** దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

**11.** 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

**12.** సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

**13.** వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

**14.** దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

**15.** బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

**16.** 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

**17.** కిందివారిలో భిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

**18.** 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

**19.** దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

**20.** ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

**21.** దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

**22.** 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

**23.** దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

**24.** 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

**25.** 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

**26.** 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

**27.** 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

**28.** అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

**29.** 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

**30.** నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

**31.** ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

**32.** 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

**33.** 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

**34.** 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

**35.** 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

**36.** 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

**37.** 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

**38.** రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

**39.** వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

**40.** అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

**41.** సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

**42.** 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

**43.** 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

**44.** 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

**45.** 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

**46.** 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

**47.** కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

**48.** 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

**49.** 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

**50.** 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

**51.** ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

**52.** ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

**53.** రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

**54.** 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

**55.** పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

**56.** యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

**57.** కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

**58.** సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4 | 13-1 | 25-1 | 37-3 | 49-1 |
| 2-4 | 14-2 | 26-3 | 38-4 | 50-2 |
| 3-3 | 15-2 | 27-3 | 39-3 | 51-2 |
| 4-1 | 16-4 | 28-1 | 40-2 | 52-1 |
| 5-1 | 17-1 | 29-2 | 41-3 | 53-4 |
| 6-2 | 18-3 | 30-3 | 42-2 | 54-2 |
| 7-1 | 19-2 | 31-3 | 43-2 | 55-4 |
| 8-4 | 20-2 | 32-4 | 44-1 | 56-1 |
| 9-3 | 21-4 | 33-4 | 45-2 | 57-2 |
| 10-2 | 22-3 | 34-1 | 46-2 | 58-3. |
| 11-3 | 23-2 | 35-4 | 47-4 | |
| 12-2 | 24-3 | 36-4 | 48-1 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

# Tiger State of India is...

## Current Affairs

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

**1.** Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petro-chemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

**2.** Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

**3.** Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

**4.** Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

**5.** The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

**6.** Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

**7.** Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

**8.** Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

**9.** The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

**10.** Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

**11.** Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

**12.** Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .......... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

**13.** Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

**14.** According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

**15.** Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

**16.** David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

**17.** Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of ......... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

**18.** According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

**19.** Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

**20.** In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

**21.** In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

**22.** Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

**23.** Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

**24.** Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

**25.** Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the ''National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

**26.** How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

**27.** Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

**28.** Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

**29.** Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

**30.** The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of sub-systems in the development of a semi-cryogenic engine for rockets with heavier pay-load capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

**31.** Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh



**32.** Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

**33.** A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

**34.** Which among the following Palaces has becomes first Indian building to get trade-mark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

**35.** The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

**36.** How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

**37.** Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for ........... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

**38.** The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

**39.** Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

**40.** Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 1-a | 10-d | 19-b | 28-c | 37-b |
| 2-c | 11-c | 20-c | 29-a | 38-d |
| 3-b | 12-c | 21-b | 30-d | 39-c |
| 4-d | 13-c | 22-c | 31-a | 40-c |
| 5-c | 14-d | 23-b | 32-a | |
| 6-b | 15-c | 24-b | 33-a | |
| 7-c | 16-d | 25-a | 34-b | |
| 8-a | 17-b | 26-b | 35-c | |
| 9-d | 18-c | 27-c | 36-a | |

# హాయ్! బుజ్జీ!!

# లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?



- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

**మీకు తెలుసా?**

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
- అబ్దుల్ కలాం

## పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

## నవ్వుల జల్లులు!



**శీను:** అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
**తల్లి:** నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

**- తోట తిరుపతిరావు,** *విశాఖపట్నం*



**తల్లి:** గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
**బిట్టు:** నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

**- మంగళపెల్లి కొమురయ్య,** *తొర్రూరు*

## చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

**- ఎం. నాగభూషణం,** *మహబూబ్‌నగర్*

## ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.



## ఐదు తేడాలు కనుక్కోండి





## పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Z | B | W | K | X | B | R | V | P | L | A | E | V | O | Z |
| J | P | R | A | J | V | U | O | E | Y | D | R | T | Q | T |
| P | C | A | L | E | C | N | A | D | U | O | U | B | G | Q |
| R | I | W | R | A | U | I | F | F | V | X | T | O | K | T |
| O | S | S | F | T | W | V | G | C | E | D | U | I | R | H |
| G | U | Q | D | Y | Y | E | A | D | K | A | F | K | E | P |
| R | M | A | C | N | G | R | O | C | O | L | L | E | G | E |
| A | L | Z | A | O | E | S | D | A | N | G | S | C | W | A |
| M | O | Y | R | W | S | I | O | Z | W | T | U | T | S | K |
| M | O | Q | D | K | N | T | R | B | O | N | C | X | Y | D |
| X | H | P | S | N | E | Y | H | F | G | R | C | E | S | F |
| W | C | H | E | N | O | I | T | A | R | B | E | L | E | C |
| N | S | R | K | V | A | S | G | I | F | T | S | C | U | A |
| A | B | I | B | G | D | X | C | W | W | R | S | P | K | P |
| W | A | W | A | R | D | S | S | P | E | C | I | A | L | E |

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

## సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్టు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

**- ఆర్. టీనా శ్రీభవిష్య,** *విజయనగరం*

## మంచు గడ్డలు మునగవెందుకు?



**ప్రశ్న:** మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

**- బి. రాజేశ్వర్,** *పొన్కల్*

**జవాబు:** ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



**- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

## ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

కోహెడ: శనిగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన శివరాత్రి శారద రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు మహమూద్ తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో హైజంప్‌లో పాల్గొన్న శారద ప్రథమ బహుమతి సాధించిందన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. విద్యార్థిని పీఈటీ పుష్పలత, ఎస్ఎంసీ ఛైర్మన్ పెరుక బుచ్చయ్య అభినందించారు.



మాత్ర వేస్తున్న జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చందర్

## 77.5 శాతం మందికి నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

**సిద్దిపేట, న్యూస్‌టుడే:** నులిపురుగుల నివారణకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక కార్యక్రమం తలపెట్టింది. జిల్లావ్యాప్తంగా 9 నెలల నుంచి 19 ఏళ్ల వయసున్న 2,43,457 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా... గురువారం 1,88,793 మందికి వేశారు. ఇది లక్ష్యంలో 77.5 శాతం. సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చందర్ ప్రారంభించారు. తర్వాత పట్టణంలోని మరికొన్ని పాఠశాలల్లో ఈ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా తయారవుతారన్నారు. మిగిలిపోయిన వారికి ఈ నెల 23న మళ్లీ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలతో వేయించాలన్నారు. ప్రారంభ కార్యక్రమంలో మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి స్వప్న, కౌన్సిలర్ మోయిజ్, వైద్యాధికారులు ఏసు మేరి, నర్సింహ, అజీం, పర్యవేక్షకులు కాల్వ చక్రధర్, ప్రధానోపాధ్యాయులు రమేశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: నువ్వే కావాలి** (తరుణ్, రిచా).

**మధ్యాహ్నం**

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు **'కాజూ మటర్ పన్నీర్'**, మీచేతి వంట **'బీట్‌రూట్ కుర్మా'**, **'గోబీ పుదీనా రైస్'**, జస్ట్ ఎ మినిట్ **'కొబ్బరి నువ్వుల బర్ఫీ'** తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు** (విధి 2) (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

**సాయంత్రం**

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **వీర** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా!** (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: **శ్రీభాగవతం** (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

**రాత్రి**

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్:** కంప్లీట్ కామెడీ షో, 10-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..**

## ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

## ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
★ ఆయుష్ (ఉ. 6:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏఎన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

**ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

**ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

**ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

**ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

**ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.



# పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

**పచ్చదోమ:** వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దొనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.



పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

### నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

## పెసర సాగులో యాజమాన్యం



చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిఫైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల ఆడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకు ముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)



ఈ చిత్రంలో ప్రధానోపాధ్యాయుడి సంతకాల కోసం ఉంచిన రాత పుస్తకాలను చూసి ఇదేదో ప్రైవేటు పాఠశాల అనుకుంటున్నారా. అలా అనుకోవడంలోనూ తప్పు లేదు. ఎందుకంటే ప్రైవేటు పాఠశాలల్లో అలాంటి దృశ్యాలు సర్వ సాధారణమే. అందుకు భిన్నంగా ఓ ప్రభుత్వ పాఠశాలలో కన్పించడమంటే చాలా ఆశ్చర్యమే కదా. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు చేపట్టిన నిర్మాణాత్మక, నిరంతర మూల్యాంకన పద్దతులను అక్షరాలా పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న హుస్నాబాద్ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

# అమలులో ఆదర్శం

## నిర్మాణాత్మక, నిరంతర మూల్యాంకనం..

## సమర్థంగా అమలు చేస్తున్న హుస్నాబాద్ జడ్పీ బాలికోన్నత పాఠశాల



సంతకం చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రవీందర్

న్యూస్‌టుడే, హుస్నాబాద్ గ్రామీణం

**హుస్నాబాద్‌లోని** జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల ప్రైవేటుకు ధీటుగా నడుస్తోంది. సక్సెస్ పాఠశాల కావడంతో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తున్నారు. రెండు మాధ్యమాల్లో 6 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 430 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకునేందుకు గతంలో విద్యార్థులకు 100 మార్కులకు వార్షిక పరీక్షలు నిర్వహించేవారు. వాటి ఆధారంగా విద్యార్థులకు ప్రగతి నివేదికలు అందించేవారు. వాటి స్థానంలో ఇటీవల నిర్మాణాత్మక, నిరంతర మూల్యాంకనం విధానాన్ని అమలు చేస్తున్నారు. కొత్తగా చేపట్టిన ఈ విధానంలో 3 అంశాలు ఉన్నాయి. మొదటిది చదివి స్పందించడం, ప్రయోగాలు చేయడం, కొత్త సమస్యలు తయారు చేయడం, రెండోది ప్రాజెక్టు వర్క్, మూడోది స్లిప్ టెస్టులు నిర్వహించడం. ఈ విధానంలో నిర్మాణాత్మక మూల్యాంకనానికి 20, రాత పరీక్షలకు 80 మార్కులు కేటాయించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఏడాదిలో మూడు ప్రాజెక్టులు చేయాల్సి ఉంటుంది. ఒక్కో దానికి 5 మార్కుల చొప్పున 3 ప్రాజెక్టులకు 15, రాత పుస్తకం రాసినందుకు 5 మార్కులు మొత్తం 20 మార్కులు వేస్తారు. మిగతా 80 మార్కులకు వార్షిక రాత పరీక్ష నిర్వహిస్తారు.



విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వర్క్

### ప్రణాళికతో పాటు పకడ్బందీ నిర్వహణ

ఈ విధానాన్ని ఈ పాఠశాలలో ప్రణాళికతో పాటు అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడి చొరవతో ఉపాధ్యాయులు పాటిస్తున్నారు. నిర్మాణాత్మక మూల్యాంకనానికి సంబంధించి పాఠశాల పేరుతో ప్రత్యేకించి రాత పుస్తకాలు ముద్రింప చేయించారు. ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో రాత పుస్తకం చొప్పున విద్యార్థులతో కొనుగోలు చేయించారు. వాటిలో ప్రతి విద్యార్థితో రాయించడమే కాకుండా ప్రాజెక్టు పని చేయిస్తున్నారు. ఎప్పటికప్పుడు పాఠ్యాంశాల వారీగా రాత పుస్తకాలు రాయిస్తున్నారు. నిర్మాణాత్మక మూల్యాంకనానికి సంబంధించిన పుస్తకాలు, ప్రాజెక్టు పని చేయిస్తున్నారు. వీటిని ప్రతి 30 నుంచి 45 రోజులకోసారి రాయిస్తున్నారు. మొదట వాటిని పరిశీలించిన ఉపాధ్యాయులు మార్కులు వేసి సంతకాలు చేస్తున్నారు. తర్వాత ప్రతి నెలా 25వ తేదీన తెలుగుతో ప్రారంభించి వరుసగా అన్ని సబ్జెక్టులు పూర్తయ్యే వరకు ప్రధానోపాధ్యాయునికి సమర్పించి ఆమోదముద్ర వేయిస్తున్నారు. ఈ విధానం బాగుందని, విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా అనుత్తీర్ణుడయ్యే అవకాశం లేదని ఇంటర్నల్ మార్కులకు అదనంగా మరో 15 మార్కులు తెచ్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు.

### ఈ విధానం చాలా బాగుంది

**- బింగి శివాని, 10వ తరగతి**



కొత్తగా చేపట్టిన ఈ విధానం చాలా బాగుంది. రాత పుస్తకాలతో పాటు నిర్మాణాత్మక మూల్యాంకనం రాత పుస్తకాలు రాస్తున్నాం. అన్ని సబ్జెక్టులకు ప్రాజెక్టు పని చేస్తున్నాం. సమాచారం కోసం ఇంటర్నెట్ కాకుండా దినపత్రికలు, పాఠ్య పుస్తకాలు, ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటున్నాం. దీని ద్వారా పాఠ్యాంశాలతో పాటు అనేక ఇతర విషయాలు తెలుస్తున్నాయి. ఈపనిని స్వయంగా చేయడం ద్వారా ఎప్పటికీ మరిచిపోలేము.

### దిన పత్రికల ద్వారా సమాచారం సేకరిస్తున్నా

**- శనిగరం శివ, 10వ తరగతి**



తెలుగులో తెలంగాణ ఉద్యమ గీతాలపై సమీక్ష, సోషల్‌లో హరితహారం, సైన్స్‌కు సంబంధించి భూసారం, వర్షాకాల వ్యాధులు తదితర ప్రాజెక్టులు చేశా. ప్రాజెక్టు వర్క్‌కు అంతా ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్నారు. సొంతంగా సమాచారం సేకరించాలని ఉపాధ్యాయులు చెప్పారు. అలా అయితేనే మార్కులు వేస్తామన్నారు. అందుకే మేము దినపత్రికలు, పాఠ్యపుస్తకాలు ఉపయోగిస్తున్నాం. దీని ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన ఏర్పడుతోంది.

# 'చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ పనులు'



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్‌గ్రామీణ, న్యూస్‌టుడే:** తెరాస ప్రభుత్వం చట్టానికి విరుద్ధంగా పనిచేస్తోందని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆ ప్రాజెక్టు అయ్యేది కాదు పొయ్యేది కాదని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని, పైగా బాబ్లీని ఆపేందుకు ప్రయత్నించిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడును రాద్ధాంతం చేశారంటూ విమర్శలు చేశారన్నారు. ఆనాడు తమ నాయకుడు చెప్పిందే నేడు నిజమైందన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవమని చెప్పి ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు శంకుస్థాపన చేస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రాజెక్టుల విషయంలో ప్రతిపక్షాలు చెబుతున్న మాటలను వినాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. మల్లన్నసాగర్ జలాశయాన్ని 5 టీఎంసీలు, కొండపోచమ్మ జలాశయం 2 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తే సరిపోతుందన్నారు. ప్రాణహిత ద్వారా నీరు వస్తే శ్రీశైలం నుంచి ఎక్కువ నీటిని తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుతో నాగార్జునసాగర్ ఎడారిగా మారే పరిస్థితి ఉందని, దీంతో ఎడమ కాల్వ కింద ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టు విషయంలో అవగాహన లేకుండా వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొండపోచమ్మ జలాశయం నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించి నోటీసులు జారీ చేయకుండా భూసేకరణ చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఇందులో ముంపునకు గురవుతున్న తానేదార్‌పల్లితండా వాసులు కోర్టు నుంచి స్టే తీసుకున్నప్పటికీ, ప్రభుత్వం లెక్క చేయకుండా భూసేకరణ చేసిందన్నారు. ఇప్పటికే కోర్టు 19 పర్యాయాలు ప్రభుత్వం చేస్తున్న పనులపై మందలించిందన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు కూడా ఎకరానికి రూ.12 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెదేపా నాయకులు ఆర్కే శ్రీనివాస్, మతిన్, పరుచూరి రాజు, మహిపాల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప శోభాయాత్ర



అయ్యప్ప స్వామి విగ్రహంతో శోభయాత్ర

**చేర్యాల, న్యూస్‌టుడే:** అయ్యప్ప, కాశీ విశ్వనాథ, సత్యనారాయణ స్వాముల విగ్రహాల ప్రతిష్ఠోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం స్థాపిత స్వాముల విగ్రహాలతో పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట శోభాయాత్ర వైభవోపేతంగా సాగింది. భక్తుల కోలాటం, నృత్యాలు, పాటలతో సుమారు మూడు గంటల పాటు ఊరేగింపు కొనసాగింది. మరోవైపు ఆలయ ఆవరణలో పాలకుర్తి నృసింహరామ సిద్ధాంతి నేతృత్వంలో పురోహితులు దేశపతి రామచంద్రమూర్తి, మరుమాముల రామచంద్రమూర్తిల ఆధ్వర్యంలో వేదబ్రాహ్మణులు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వస్తిహ వచనం, రుత్విగ్వరణము, ప్రధాన కలశ స్థాపన, అఖండ దీప స్థాపన, మంటపారాధన, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతా మూలమంత్ర హవనములు చేశారు. ఆయా కార్యక్రమాల్లో శబరి గిరీశ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ వేడుకలు

## ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు



అలరించిన సాంప్రదాయ నృత్యాలు

**అక్కన్నపేట (హుస్నాబాద్ గ్రామీణం):** అక్కన్నపేట మండలం కుందన్‌వానిపల్లి గ్రామ పరిధిలోని మైసమ్మవాగు తండాలో గురువారం సాయంత్రం తీజ్ వేడుకలు (గిరిజనుల బతుకమ్మ పండగ) ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా శ్రావణమాసంలో శీత్లా భవానీ వేడుకలు అనంతరం తీజ్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా తండాకు చెందిన పెళ్లికాని యువతులు మట్టితో నింపిన వెదురు బుట్టలో నానబెట్టిన గోధుమలు నాటారు. ప్రతి రోజు పవిత్రంగా ఉపవాసం చేస్తూ నీరు పోశారు. ఇలా 8 రోజుల పాటు పెంచిన గోధుమ నారు(తీజ్)కు 9వ రోజు తండా వాసులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీజ్ బుట్టలు నెత్తిన పెట్టుకుని కూడలి ప్రదేశం వద్దకు వచ్చి వేడుకలు జరుపుకున్నారు. తీజ్‌ను ఒకరికొకరు ఇచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆనందోత్సాహాల మధ్య మహిళలు, యువతులు, యువకులు కలిసి చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. పలువురు మహిళలు సంప్రదాయ వేషధారణలతో వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ భవాని

### ఎన్‌సీసీ శిక్షణతో సత్ఫలితాలు

**సిద్దిపేట టౌన్:** ఎన్‌సీసీ శిక్షణతో సత్ఫలితాలతో పాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని, ప్రాధాన్యత అధికంగా ఉంటుందని ప్రిన్సిపల్ భవాని అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. అనంతరం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థినులు అన్నింటా రాణించాలన్నారు. నచ్చినరంగంలో తమదైన ప్రత్యేకతను చాటాలన్నారు. సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. అధ్యాపకులు రాధిక, సంధ్యారాణి, సువర్ణాదేవి మాట్లాడుతూ.. ఎన్‌సీసీ శిక్షణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.

# ఎస్‌జీఎఫ్ ఎంపిక ప్రణాళిక విడుదల

**సిద్దిపేట టౌన్:** జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్యకు (ఎస్‌జీఎఫ్) సంబంధించి 2017-18 సంవత్సరానికి ఎంపిక ప్రణాళికను విడుదల చేసినట్లు డీఈవో కృష్ణారెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి సుజాత తెలిపారు. గురువారం వారు సిద్దిపేటలో మాట్లాడుతూ.. ఈ నెల 23వ తేదీ వరకు మండలస్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించాలని సూచించారు. మండలాల జట్లను జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల చివరి వారంలో జిల్లాస్థాయిలో సంబంధిత పోటీలు ఉంటాయన్నారు. సెప్టెంబరు 1 నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి మెదక్ జిల్లా పోటీలు జరుగుతాయని, ఎంపికైన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. అండర్-14, 17, 19 విభాగాల్లో సిద్దిపేటలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు అక్టోబరులో నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు మండల స్థాయి పోటీలు నిర్వహించేందుకు వ్యాయామోపాధ్యాయులను ఇన్‌ఛార్జులుగా నియమించి బాధ్యతలు అప్పగించామన్నారు. ఎంఈవోలు, హెచ్‌ఎంలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

**మండలాలకు ఇన్‌ఛార్జులు ఇలా..:** సిద్దిపేట అర్బన్-సత్యనారాయణరెడ్డి, రూరల్-శ్రీనివాసులు, చిన్నకోడూరు-రామేశ్వర్‌రెడ్డి, నంగునూరు-సుభాకర్‌రెడ్డి, దౌల్తాబాద్-బిక్షపతి, కొండపాక-లక్ష్మణ్‌రావు, మిరుదొడ్డి-రాజమౌళి, తొగుట-రమణారెడ్డి, రాయపోలు-నగేశ్, గజ్వేల్-ఎలియాస్‌రావు, వర్గల్-భాస్కర్‌రెడ్డి, మర్కూక్-వెంకటరెడ్డి, ములుగు-విజయకృష్ణ, జగదేవపూర్-రవికుమార్, దుబ్బాక-సౌందర్య, చేర్యాల-సత్యనారాయణ, కొమురవెల్లి-రామనర్సయ్య, మద్దూరు-కుమారస్వామి, హుస్నాబాద్-వెంకటరెడ్డి, కోహెడ-సారయ్య, బెజ్జంకి-బుచ్చిరెడ్డి, అక్కన్నపేట-వెంకటనర్సయ్యలను నియమించినట్లు డీఈవో వెల్లడించారు.